



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 28, పేజీలు - 08

శనివారం, మే 25, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఎవరెస్ట్‌ను అధిరోహించిన ఇంటర్ విద్యార్థిని



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** నేటి యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ ఉండదు. అలాంటి ఘనతే ఇప్పుడు ఓ ఇంటర్ విద్యార్థిని సాధించింది. ముంబైకి చెందిన 16 ఏళ్ల కామ్యా కార్తికేయన్ అసాధారణ రికార్డును కైవసం చేసుకుంది. కామ్యా తన తండ్రితో కలిసి ఎవరెస్ట్‌ను అధిరోహించింది. ప్రపంచంలోకెల్లా అత్యంత ఎత్తయిన పర్వత శిఖరం మౌంట్ ఎవరెస్ట్ ను నేపాల్ వైపు నుంచి అధిరోహించిన తొలి భారత

6లో

## కేదార్‌నాథ్‌లో అదుపుతప్పిన హెలికాప్టర్

**- ప్రయాణికుల పరుగులు, తప్పిన ప్రమాదం**



కేదార్‌నాథ్ (ప్రశ్న న్యూస్) కేదార్‌నాథ్‌లో ఆరుగురు ప్యాసింజర్స్‌తో టేకాఫ్ అయిన హెలికాప్టర్ ఉన్నట్టుండి గాల్లో గిరగిరా తిరిగిపోయింది. చాలా సేపటి వరకూ అలా గాల్లో గింగిరాలు కొట్టింది. అందులో ఉన్న ప్రయాణికులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని కూర్చున్నారు. కాసేపటికి పైలట్ చాపర్‌ని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశాడు. సాంకేతిక లోపం కారణంగా

6లో

## ఫ్లిప్‌కార్ట్‌లో వాటాను కొనుగోలు చేయనున్న గూగుల్




**న్యూఢిల్లీ :** వాల్‌మార్ట్ సారథ్యంలోని ఫ్లిప్‌కార్ట్‌లో మైనారిటీ వాటాను కొనుగోలు చేయాలని సెర్చింజన్ దిగ్గజం గూగుల్ యోచిస్తోంది. ఫ్లిప్‌కార్ట్ తాజాగా చేపడుతున్న ఫండింగ్ రౌండ్‌లో పెట్టుబడులు పెట్టాలని గూగుల్ భావిస్తోంది. ఈ మేరకు గూగుల్ ప్రతిపాదన చేసినట్టు ఫ్లిప్‌కార్ట్ శుక్రవారం వెల్లడించింది. గూగుల్ పెట్టుబడుల ప్రతిపాదన

6లో



# ఆరుగురు మంత్రులు ఎవరో.?

**- కేబినెట్ విస్తరణపై సర్వత్రా ఆసక్తి**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో శాసన సభ ఎన్నికలు ముగిసి దాదాపు ఆరు నెలలు కావోస్తోంది. 11 మంది మంత్రులు, ముఖ్యమంత్రి కలుపుకుంటే 12 మందితో పాలన సాగుతోంది. అసెంబ్లీ స్థానాలను బట్టి రాష్ట్ర మంత్రివర్గంలో ముఖ్యమంత్రి సహా 18 మందికి చోటు దక్కుతుంది. ప్రస్తుతం 12 మందికి అవకాశం దక్కగా, మిగతా ఆరుగురు మంత్రులు ఎవరన్న ఆసక్తి తెలంగాణ వ్యాప్తంగా నెలకొంది. పార్లమెంట్ ఫలితాలు జూన్ నాలుగో తేదీన ప్రకటించనుండటంతో కేంద్రంలో అధికారంలోకి వచ్చేది ఎన్డీఏ కూటమా, లేక ఇండియా కూటమినా అనేది తేలిపోనుంది. ఆ హడావుడి ముగియగానే రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమదైన శైలిలో తమకు మంత్రి వర్గంలో ఏ సమీకరణాలతో అవకాశం దక్కుతుందా అన్న వ్యూహాలతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగా ఆ ఆరుగురు అదృష్టవంతుల్లో తమ పేరు ఉండేందుకు తమ వంతు ప్రయత్నాలు ఇప్పటికే ప్రారంభించినట్లు తెలుస్తోంది.

### 12 మందితో మంత్రి వర్గ కూర్పు జరిగిన తీరు ఇలా..

తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 64 మంది గెలిచారు. మిత్ర పక్షం సీపీఐ నుండి ఒకరు గెలిచారు. అనంతరం కాంగ్రెస్ అధిష్టానం శాసన సభ ఎన్నికల్లో పీసీసీ చీఫ్ గా ఉండి పార్టీని నడిపించిన రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రిగా నియమించింది. మంత్రులుగా పార్టీకి విధేయుడుగా ఉండి పని చేస్తూ వస్తున్న భట్టి విక్రమార్కను ఉపముఖ్యమంత్రిగా హస్తం పార్టీ పెద్దలు నియమించారు. ఇక మంత్రుల ఎంపిక చూస్తే పాత నేతలకు, కొత్తగా పార్టీ లో చేరిన నేతలకు సమాన అవకాశం కల్పించారు. పార్టీ విధేయులుగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తన స్వంత తమ్ముడు బీజేపీలోకి చేరినా పార్టీ మారని కోమటిరెడ్డి వెంకట రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం అమాత్యులుగా అవకాశం ఇచ్చింది. టీడీపీ నుండి కాంగ్రెస్ లో చేరిన సీతక్కకు మంత్రిగా అవకాశం దక్కింది. అంతేకాకుండా గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి బీఆర్ఎస్ లోకి చేరిన జూపల్లి కృష్ణారావుకు, కొండా సురేఖ కు, తుమ్మల నాగేశ్వరరావుకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అవకాశం దక్కింది. పార్టీ కష్టాల్లో ఉన్నా వీడకుండా ఉన్న పాత నేతలకు స్థానం కల్పిస్తూనే, కొత్తగా పార్టీలో చేరిన వారికి కూడా అవకాశాలు

6లో

## పాక్ బలమేంటో నేనే వెళ్లి చూసొచ్చా



**న్యూఢిల్లీ :** దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న వేళ అధికార, విపక్షాల మధ్య పాకిస్థాన్ అంశం తీవ్ర మాటల యుద్ధానికి దారి తీస్తోంది. పాక్‌ను రెచ్చగొడితే ఆ దేశం వద్ద ఉన్న అణుబాంబును ప్రయోగించే అవకాశం ఉందని చేస్తున్న ఆరోపణలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలోనే పాక్ బలం గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని అయితే తాను గతంలోనే వీసా లేకుండానే లాహోర్‌కు వెళ్లి పాక్ బలం ఏంటో చూశానని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. అంతేకాకుండా పాకిస్థాన్ కూడా ఒకప్పుడు మన దేశంలోని భాగమేనని తేల్చి చెప్పారు. ఇక ప్రస్తుతం దాయాది దేశం పాక్ ఆందోళలకు ప్రధాన కారణం తానేనని అన్నారు. పాకిస్థాన్ వద్ద అణుబాంబులు ఉన్నాయని ఆ దేశాన్ని గౌరవించాలంటూ ఇటీవల కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ చేసిన వ్యాఖ్యలు ఎన్నికల వేళ దేశంలో తీవ్ర రాజకీయ దుమారానికి కారణం అయ్యాయి.

6లో

## సిగ్గుతో తలవంచుకుంటారా.. సిగ్గులేకుండా.?

**- జగన్ పై మరోసారి షర్మిల మాటల దాడి**

- ఏలూరు జిల్లాలో పదో తరగతి బాలికపై అత్యాచారం
- ఫేక్ ప్రేమలు నటించే సీఎం గారూ అంటూ ధ్వజమెత్తిన ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు
- సిగ్గుతో తలదించుకోవాల్సిన ఘటన అంటూ విమర్శలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత కొద్దిరోజులుగా సైలెంట్‌గా ఉన్న ఏపీసీసీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల మళ్లీ యాక్టివ్ అయ్యారు. ఎన్నికల సమయంలో సోదరుడు వైఎస్ జగన్ పైనా, వైసీపీ ప్రభుత్వంపైనా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు షర్మిల. అలాగే కడప లోక్ సభ

6లో

## రేవంత్ సర్కారుకు ఈసీ గుడ్‌న్యూస్

- తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఈసీ గ్రీన్ సిగ్నల్
- జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో అవతరణ వేడుకలు
- అనుమతి లభించిన నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి
- వేడుకలకు తగిన ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖలకు ఆదేశం
- గన్ పార్కులో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించనున్న సీఎం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎన్నికల సంఘం నుంచి తెలంగాణలోని రేవంత్ సర్కారుకు శుభవార్త అందింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. జూన్2న సికింద్రాబాద్పరేడ్గ్రౌండ్స్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జరగనున్నాయి. రాష్ట్ర ఆవిర్భావం రోజున గన్‌పార్కులో అమరవీరులకు సీఎం రేవంత్రెడ్డి నివాళి అర్పించనున్నారు. కాగా, రాష్ట్ర అవతరణ వేడుకల నిర్వహణపై సీఎస్ శాంతికుమారి ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. అవతరణ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖలకు సీఎస్‌ఆదేశాలు ఇచ్చారు. పరేడ్గ్రౌండ్స్వద్ద రోడ్డుకు రెండు వైపులా రంగు రంగుల జెండాలతో అలంకరించాలని జీహెచ్‌ఎంసీకి సీఎస్తెలిపారు. సభా ప్రాంగణం పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి వసతి, షామియానాలు, బారికేడింగ్, భద్రత, పార్కింగ్, ఎలాంటి ఆటంకం లేకుండా త్రీఫేజ్విద్యుత్సరఫరా ఏర్పాట్లు చేయాలని సీఎస్శాంతి కుమారి

6లో



## బోనస్ బోగస్ చేశారు రైతులను నిలువునా ముంచారు

**- కేటీఆర్ కీలక వ్యాఖ్యలు**

**నల్గొండ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్-నల్గొండ-ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ లో జరిగిన పార్టీ సన్నాహాక సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. రేవంత్ రెడ్డిని 420గా అభివర్ణించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేశారన్నారు. రైతులకు రైతు భరోసా ఇస్తా అని చెప్పి మోసం చేసిన 420 రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలకు రూ. 2500 లు ఇస్తానని చెప్పి మోసం చేసిన 420 రేవంత్ రెడ్డి.. 420 హామీలు ఇచ్చి తెలంగాణ సమాజాన్ని మోసం చేసిన 420 రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడిస్తేనే వాళ్లకు జలక్ ఇచ్చినట్లయితది. ఒక హెచ్చరిక అవుతుందన్నారు.

### గద్దె దించుతాం

ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోతే గద్దె దించుతామన్నారు. ఆరు నెలల క్రితమే కాంగ్రెస్ వస్తే మోసం పోతం. గోస పడతాం అని చెప్పామన్నారు. కానీ కాంగ్రెస్ వాళ్లు అరచేతిలో వైకుంఠం చూపటంతో

6లో

## వాళ్లకు ఐఏఎస్ ఇవ్వొద్దు

**- యూపీఎస్సీకి చంద్రబాబు లేఖ**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కి లేఖ రాశారు. ఐఏఎస్ కన్ఫర్మేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని కోరారు. ఐఏఎస్‌కు రాష్ట్ర కేడర్ ఆఫీసర్ల ఎంపిక కార్యక్రమాన్ని మోడల్ కోడ్ ఉన్నప్పుడు చేయడం సముచితం కాదని చెప్పారు. కొత్త ప్రభుత్వం వచ్చే వరకు నియమించొద్దని యూపీఎస్సీని చంద్రబాబు కోరారు. వారి ప్రమోషన్స్ ముఖ్యమంత్రి కార్యాలయంలోని వారికే పరిమితం చేశారన్నారు. ఇప్పుడు కూడా జాబితా తయారీలో పారదర్శకత లేదని అన్నారు. ఈ అంశాన్ని పునః పరిశీలించాలని యూపీపీఎస్సీ చైర్మన్‌ను చంద్రబాబు నాయుడు కోరారు. ఇప్పుడు కన్ఫర్మేషన్ ప్రక్రియ చేపట్టడం ఎన్నికల నియమావళికి విరుద్ధం అని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ఇంకా ముగియనందున ఇప్పుడు కన్ఫర్మేషన్ ప్రక్రియ సరికాదని చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నాన్ రెవెన్యూ ఐఏఎస్ పోస్టులు రెండు ఖాళీలున్నాయి. రెండు పోస్టుల కోసం యూపీఎస్సీ ఈ ఏడాది ఫిబ్రవరి 8న నోటిఫికేషన్ జారీ చేసింది. రెండు పోస్టులకు 46 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటిని జీఏడీ అధికారులు స్క్రూటినీ చేసి 10మంది పేర్లు సిఫారసు చేశారు. గడికోట మాధురి, భూమిరెడ్డి మల్లికార్జున రెడ్డి, ఎం.కె.వి.శ్రీనివాసులు, డా.ఎం.వరప్రసాద్, డి.దేవానంద రెడ్డి, పి.ఎస.సూర్యప్రకాశ్, జి.రాజారత్న, సి.బి.హరినాథ్ రెడ్డి, సి.హెచ్.పుల్లారెడ్డి, ఏఏఎల్ పద్మావతి పేర్లను కన్ఫర్డ్ ఐఏఎస్ హోదాకోసం ప్రభుత్వం తరపున ప్రతిపాదించారు.

6లో

## పోలింగ్ వివరాలు వెల్లడించక్కర్లేదన్న సుప్రీంకోర్టు

**- ఈసీ వాదనకు మద్దతు**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల్లో ఐదు దశల పోలింగ్ పూర్తయింది. మరో రెండు దశల పోలింగ్ పూర్తయితే మొత్తం సార్వత్రిక ఎన్నికలు ముగుస్తాయి. ఈ తరుణంలో దశల వారీగా పోలింగ్ పూర్తయిన 48 గంటల్లో ఓటింగ్ శాతాన్ని బూత్ ల వారీగా బయటపెట్టాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. పోలింగ్ పూర్తయిన 48 గంటల్లోపు కాకుండా ఎప్పుడో ఈసీ ఈ వివరాలు ఇవ్వడం, అందులోనూ పోలింగ్ శాతాలు తేడా ఉండటంతో అనుమానాలు మరింత పెరిగాయి. ఇదే అంశంపై

6లో

## కొనసాగుతున్న సస్పెన్స్

**- మే 28న ఏం జరగనుంది.?**



6లో

## హైదరాబాద్‌కు మరో అరుదైన ఘనత

**- టాప్ 10 సిటీస్ జాబితాలో చోటు**



6లో

## ఆరవ దశ పోలింగ్‌కు సర్వం సిద్ధం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా మొత్తం 7 దశల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే 5 దశల పోలింగ్ జరిగింది. నేడు ఆరో దశ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ జరగనుంది. ఈ దశలో లోక్‌సభ ఎన్నికలు దేశ రాజధాని ఢిల్లీతో సహా మరో 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తంగా 58 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో

6లో

# కేజ్రీవాల్‌పై స్వాతి సంచలన ఆరోపణలు

- మే 13న ముఖ్యమంత్రి నివాసంలో దాడి జరిగిందన్న స్వాతి మాలివాల్
- ఉదయం తొమ్మిది గంటలకు సీఎం నివాసానికి వెళ్లినట్లు వెల్లడి
- కేజ్రీవాల్ ఇంట్లోనే ఉన్నారు, వస్తారని చెప్పి తనను గదిలో కూర్చోబెట్టారని వెల్లడి
- బిభవ్ కుమార్ వచ్చి తనపై దాడి చేశారని ఆరోపణ
- ఏడెనిమిదిసార్లు తన చెంపపై కొట్టాడని ఆవేదన



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక నేతలు అంతా జైలుకు వెళ్లి తీవ్ర ఇబ్బందుల్లో పడిన ఆమ్ ఆద్మీ పార్టీకి సొంత పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ రూపంలో మరో పెద్ద తలనొప్పి వచ్చి పడింది. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పర్సనల్ సెక్రటరీ బిభవ్ కుమార్ సీఎం నివాసంలోనే తనపై దాడి చేశారని స్వాతి మలివాల్ ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై కేసు నమోదు చేయగా పోలీసులు బిభవ్ కుమార్‌ను ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఇప్పుడు ఈ వ్యవహారమే దేశంలో లోక్‌సభ ఎన్నికల సందర్భంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ క్రమంలోనే తాజాగా తనపై జరిగిన దాడిని స్వాతి మలివాల్ గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఓ పెద్ద బాంబు పేల్చారు. ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసంలో తనపై బిభవ్ కుమార్ దాడి చేసిన సమయంలో అరవింద్ కేజ్రీవాల్ ఇంట్లోనే ఉన్నారని తాజాగా స్వాతి మలివాల్ సంచలన విషయాలను బయటపెట్టారు. మే 13 వ తేదీన కేజ్రీవాల్ ఇంట్లో తనపై బిభవ్ కుమార్ దాడి చేసినపుడు తాను ఎంత అరిచినా తనను రక్షించడానికి ఎవరూ ముందుకు రాలేదని వాపోయారు. తనపై దాడి జరిగిన ఘటనలో ఎవరికీ తాను క్లీన్ చిట్ ఇవ్వలేనని పరోక్షంగా అరవింద్ కేజ్రీవాల్‌ను ఉద్దేశించి అన్నారు. తాను కేజ్రీవాల్ నివాసానికి 9 గంటలకు వెళ్తే డ్రాయింగ్ రూమ్‌లో వేచి ఉండాలని సిబ్బంది తెలిపారని ఆ సమయంలో కేజ్రీవాల్ ఇంట్లోనే కూర్చొని ఉన్నారని పేర్కొన్నారు. కేజ్రీవాల్ తనను కలిసేందుకు వస్తారని సిబ్బంది చెప్పినట్లు స్వాతి మలివాల్ తెలిపారు. అయితే ఆ సమయంలోనే తాను ఉన్న డ్రాయింగ్ రూమ్‌లోకి బిభవ్ కుమార్ వచ్చారని, అయితే కేజ్రీవాల్ వస్తున్నారు ఏం అయింది అని తాను అతడ్ని అడిగినట్లు స్వాతి మలివాల్ చెప్పారు. తాను చెప్పేలోపే బిభవ్ కుమార్ తనపై దాడి చేయడం ప్రారంభించాడని వెల్లడించారు. 7, 8 సార్లు తన చెంపపై కొట్టారని దీంతో తాను అతడిని వెనక్కి నెట్టాలని ప్రయత్నం చేసినా అది సక్సెస్ కాలేదని తెలిపారు. దీంతో కాలుతో తనను లాగి తన తలను టేబుల్‌కేసి కొట్టారని స్వాతి మలివాల్ వెల్లడించారు. ఇంత జరుగుతున్నప్పటికీ ఇప్పటివరకు అరవింద్ కేజ్రీవాల్ నుంచి తనకు ఒక్క ఫోన్ కాల్ కూడా రాలేదని తెలిపారు. అంతేకాకుండా ఆయన ఇప్పటివరకు తనను కలవలేదని చెప్పారు.

నిందితుడిని కాపాడేందుకు కేజ్రీవాల్ ప్రయత్నిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. తన గురించి చెడుగా మాట్లాడాలని పార్టీలోని ప్రతీ ఒక్కరికీ ఆదేశాలు వెళ్లాయని ఆమె పేర్కొన్నారు. తనపై దాడి చేసేందుకు వేరే వాళ్లు బిభవ్ కుమార్‌కు సూచించారని తెలిపిన స్వాతి మలివాల్.. ఈ కేసులో ఢిల్లీ పోలీసులకు తాను పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. ఈ విషయంలో తాను ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వనని తేల్చి చెప్పారు. తనపై జరిగిన దాడిపై తాను గళం ఎత్తుతానని.. అది తన కెరీర్‌క ఎలాంటి ఇబ్బంది కలిగించినా వదిలిపెట్టనని స్పష్టం చేశారు. సత్యానికి, నిజమైన ఫిర్యాదులకు మద్దతుగా ఉండాలని తాను చెబుతానని.. అలాంటిది అదే తన విషయంలో అంతే ధైర్యంతో పోరాడుతానని స్వాతి మలివాల్ పేర్కొన్నారు. ఇక స్వాతి మలివాల్ చేస్తున్న ఆరోపణల వెనుక బీజేపీ కుట్ర దాగి ఉందని ఆప్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నల్గొండ (ప్రశ్న న్యూస్)** ఇటీవల తాను సీఎం రేసులో లేనని ప్రకటన చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తాజాగా మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన పుట్టినరోజు వేడుకలలో మరోమారు సీఎం పదవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లాలోని బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ వద్ద తన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. 60వ జన్మదిన వేడుకలు జరుపుకున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను సీఎం సీఎం అని అనొద్దు అని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. తాను మంత్రి పదవిని వదులుకున్నాను అని తనకు ప్రజల కంటే ఏ పదవి ముఖ్యం కాదని కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఐదు సార్లు తనను గెలిపించిన ప్రజల ఋణం ఎప్పటికీ తీర్చుకోలేనిది అని, మీకోసం చావడానికైనా చంపటానికి అయినా తను సిద్ధమేనంటూ భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. అందరూ తనను సీఎం అని అనొద్దు అని, సీఎం అనకుంటేనే తాను సీఎం అవుతాను అంటూ కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. సీఎం.. సీఎం అంటే అంతా కలిసి ఎమ్మెల్యేగానే గెలవకుండా ఓడిస్తారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే వారం పది రోజుల్లో నల్గొండలో ప్రియాంక గాంధీ బహిరంగ సభ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. తాను ఏనాడు పదవి కోసం ఆశ పడలేదని, తనను వెతుక్కుంటూ పదవులు వచ్చాయని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం పదవి కోసం తాను పాకులాడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీఎం ఎవరు అనేది నిర్ణయిస్తుందని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా 20 వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఐదు వందల కార్ల భారీ కాన్వాయ్ తో కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన అనుచరులతో కలిసి బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ వద్దకు చేరుకొని పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# సామాన్య ప్రజల పౌర సేవలకు ఇబ్బంది కలిగిస్తున్న మంథని రెవెన్యూ కార్యాలయం.



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మండల రెవెన్యూ పరిధిలోని 34 గ్రామపంచాయతీలు కలిగిన ప్రజలకు రెవెన్యూ సేవలు అందించకుండా వివిధ ఇక్కట్లు సృష్టిస్తూ వ్యయ ప్రయాసలకు గురిచేస్తూ తగిన సమయంలో కులము, ఆదాయం సర్టిఫికెట్లు అందించడం లేదని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు మంథని రెవెన్యూ ఆఫీసులో మాటలు రాని చెవులు వినబడని మూగ మనిషిని సర్టిఫికెట్ల దగ్గర పెట్టినారు అతని భాష ప్రజలకు అర్థం కాదు ప్రజల భాష మూగ మనిషికి అర్థం కాదు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు విద్యా అకాడమిక్ ఇయర్ ప్రారంభంలో సర్టిఫికెట్లుకు వస్తున్న పిల్లలను వారి తల్లిదండ్రులను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మానవీయ కోణంలో విద్యార్థులకు సర్టిఫికెట్లను సకాలంలో అందించిఆ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రజలు కోరుతున్నారు ఇక నుండైనా ఈ నిర్లక్ష్య వైఖరి పునరావతమైతే కలెక్టర్ కి పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు

# పాలు తాగుతున్న పోచమ్మతల్లి అమ్మవారు





**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మదీనాగూడా గ్రామంలోని శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం ఉంది. స్వయంభువుగా వెలసిన పోచమ్మతల్లి అమ్మవారికి ఇక్కడి స్థానికులు నిత్యపూజలు చేస్తారు. అయితే గత మూడు రోజులుగా అమ్మవారు భక్తులు సమర్పించిన పాలు తాగుతున్నట్లు ఆలయ పూజారి నవీన్ కుమార్ తెలిపారు. ఇదే విషయం ఆలయ కమిటీ వారికి తెలుపగా శుక్రవారం ఉదయం వారు స్వయంగా అమ్మవారికి చెంచాతో పాలు పట్టించారు.అమ్మవారు పాలును స్వీకరించినట్లు గుర్తించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న భక్తులు పోచమ్మ తల్లి దేవాలయానికి బారులు తీరారు. ఉదయం నుండి అమ్మవారికి భక్తులు పాలు సమర్పిస్తూనే ఉన్నారు.ఈ అద్భుత ఘట్టాన్ని చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తర్లీవస్తూ పూజలు చేస్తున్నారు.

# సెల్లార్ లో కిచెన్ నిర్వహణ రోడ్డుపైన అక్రమ పార్కింగ్

- నోటీసులు ఇచ్చిన చర్యలు తీసుకోని అధికారులు
- ఈసీఐఎల్ చౌరస్తా నుండి సైనిక్ పూరి వరకు సెల్లార్ లో అక్రమ వ్యాపారాలు
- కాలక్షేపంగా టౌన్ ప్లానింగ్ అధికారుల డ్యూటీ






**కాప్రా (ప్రశ్న న్యూస్)** అగ్ని ప్రమాదాలను నివారించేందుకు గతంలో జిహెచ్ఎంసి చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా కాప్రా సర్కిల్ డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని పిస్తా హౌస్ హెూటల్ నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లో కిచెన్ నిర్వస్తున్నారని గత సంవత్సరం ఏప్రిల్ 2023లో కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ ప్రసాద్ నోటీసులు జారీ చేసి సంవత్సరం దాటిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకుండా యదేచ్ఛగా పిస్తా హౌస్ హెూటల్లో లో కిచెన్ నిర్వహించడమే కాకుండా ప్రధాన రహదారి ప్రక్కన నడిచే పాదచారులకు ఇబ్బంది కలిగించే విధంగా ఫుట్ పాత్ ఆక్రమించి అక్రమంగా పార్కింగ్ నిర్వహిస్తున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు. గత కొంతకాలంగా ఫుడ్ పాత్ ఆక్రమించి దంధా నిర్వహిస్తున్న పిస్తా హౌస్ పై అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు అక్రమంగా సెల్లార్ లో వ్యాపారల నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పార్కింగ్కు కేటాయించిన స్థలంలో పార్కింగ్ నిర్వహించే విధంగా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే మా ధ్యేయం

**మున్సిపల్ చైర్మన్ పెంద్రి రమాదేవి**





**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులకు సంబంధించిన పలు సమస్యలను మున్సిపల్ చైర్మన్ రమాదేవి దగ్గరుండి పర్యవేక్షిస్తూ తమ సిబ్బందితో కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. మంథని బోయినపేట , గొల్లగూడెం కు సంబంధించిన ప్రాంతాల్లో బలవీర హనుమాన్ టెంపుల్ దగ్గర నుండి ఎకో పార్క్ వరకు గల రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలతో కూడిన చెట్లు ఉండి ఆ ప్రాంత వాసులకు ఇబ్బందులు కలుగుతున్నాయి అనే సమాచారం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ఈరోజు ఉదయం ఆ ప్రాంతాలను పరిశీలించి వెంటనే జె సి బి సహాయంతో రోడ్లకు ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలను దగ్గరుండి తొలగించారు. అదేవిధంగా మున్సిపల్ ఏరియాకు సమీపంలో డ్రైనేజీలు పూర్తి అస్తవ్యస్తంగా ఉండడంతో తమ సిబ్బందిని ఉపయోగించి గత కొద్ది రోజులుగా పేరుకుపోయిన చెత్తా చెదారాలను శుభ్రం చేయించారు. వెనువెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తమకున్న తక్కువ సమయంలో వీలైనాన్ని ఎక్కువ కార్యక్రమాలను మంథని ప్రజలకు అందించడం కోసం తాము తమ పాలకవర్గం మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పనిచేస్తున్నామని నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

# చనిపోయిన మేకలు, గొర్రెల మాంసంతో మంథనిలో వ్యాపారం చేస్తున్న మాంస వ్యాపారస్తులు.



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలోని మాంసం వ్యాపారస్తులు చనిపోయిన గొర్రెల మేకల మాంసాలతో విచ్చలవిడిగా అమ్ముతూ లాభాలు గడిస్తున్నారు మాంస ప్రియులను ఆరోగ్యంగా కాకుండా అనారోగ్యానికి గురిచేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను దౌర్భాగ్యపు స్థితిలోకి నెట్టుతున్నారు ఇలాంటి పరిస్థితుల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్, తగిన అధికారులు తనిఖీలు నిర్వహిస్తే బాగుంటుందని ప్రజలు ఆలోచన వ్యక్తం చేస్తున్నారు గొర్రెల మేకలకు సీలు వేయడం లేదని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. ఇట్టి విషయముల పైన సంబంధించి అధికారులు తనిఖీలు చేస్తలేరని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ మాంస%శీ% అమ్మే వ్యాపారస్తుల పైన అధికారుల చర్యలు గైకొనాలని ప్రజలు కోరుకుంటున్నార

# ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో హాజరై చిన్నారిని ఆశీర్వదించిన బిసి సెల్ మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్..!!



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాస్య చందు వాళ్ల కూతురు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో తొట్టెల ఫంక్షన్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నర్సాపూర్ మండలం బిసి సెల్ మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారి తన్మై ని ఆశీర్వదించి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో హాయిగా జీవించాలని చిన్నారి తన్మై ని ఆశీర్వదించిన తదుపరి కాంగ్రెస్ పార్టీ శీన నాయకులు లాస్య చందు దంపతులు బిసి సెల్ మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్ ను శాలువతో పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో డిజిటల్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ , వీరస్వామి గౌడ్, లింగం గౌడ్, రాజు గౌడ్, యాదగిరి గౌడ్, వీరస్వామి గౌడ్, గడ్డం శేఖర్, సలీం, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో రికవరీ వాహనాల ఏర్పాటు



**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** దేవస్థానం అవసరాల నిమిత్తం రికవరీ వాహనం, టోయింగ్ వాహనం మరియు హైడ్రాలిక్ ఎలక్ట్రికల్ ల్యాడర్ వాహనం కొనుగోలు చేయబడ్డాయి. వాహనాల ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సమయములో ఇబ్బందులను అధిగమించేందుకు ఈ రికవరీ, టోయింగ్ వాహనాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా క్షేత్రపరిధిలో విద్యుద్దీపాల మరమ్మతుల కోసం హైడ్రాలిక్ ఎలక్ట్రికల్ ల్యాడర్ వాహనం కూడా కొనుగోలు చేయడం జరిగింది. కాగా ఈ మూడు వాహనాలకు గంగాధర మండపం వద్ద ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి పూజాదికాలు నిర్వహించబడ్డాయి.దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు ఈ పూజాదికాలలో పాల్గొన్నారు. దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ కార్యనిర్వహణాధికారి ఆర్. రవణమ్మ, సహాయ కమీషనర్ ఇ. చంద్రశేఖరరెడ్డి, దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి. రామకృష్ణ, వసతివిభాగం సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి. మోహన్, ఆలయ విభాగం సహాయ కార్యనిర్వహణాధికారి ఎం.హరిదాసు, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి.వి. సుబ్బారెడ్డి, పి.చంద్రశేఖరశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు బాగు చేయాలని

# మహిళా వినూత్న నిరసన

**అధికారుల తీరుపై మండిపడ్డ మహిళ**



**హైద్రాబాద్(ప్రశ్న న్యూస్)** అధికారుల నిర్లక్ష్యంతో నగర రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. తాను ప్రయాణించే రోడ్డు దుస్థితి అస్సలు బాలేదని నడి రోడ్డుపై ఓ మురికి గుంతలో కూర్చొని ఓ మహిళా వినూత్నంగా ఒంటరి పోరాటం చేస్తుంది. హైదరాబాద్ నాగోల్ లోని ఆనంద్ నగర్ రోడ్డు పాడైపోయినా ఎవ్వరు పట్టించుకోవట్లేదని ఓ మహిళ రోడ్డు మీద ఉన్న నీటి కుంటలో దిగి నిరసన వ్యక్తం చేసింది. దీనికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఆమె చేపట్టిన వినూత్న నిరసనకు నెటిజన్లు అభినందిస్తున్నారు. ప్రజలు చేయాల్సింది ఇలాంటి నిరసనలేనని, లీడర్స్ కోసం కొట్టుకోవడం కాదని నెటిజన్లు అభిప్రాయ పడ్డారు. అయితే లాస్ట్ ఐదేళ్ల నుంచి నాగోల్లోని ఆనంద్ నగర్ రోడ్లన్నీ గుంతల మయంగా ఉన్నాయని మరో నెటిజన్ కామెంట్ చేశారు. పౌరుల నుంచి పన్నులు వసూలు చేసిన తర్వాత కూడా ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో ఇంత నిర్లక్ష్యం ఎందుకు.? అని నెటిజన్లు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. నగరంలో కొన్ని ప్రాంతాల్లో వర్షం పడితే రోడ్లన్ని దుమ్ము,గుంతల మయంగా మారుతున్నాయి. దీంతో రోడ్లపై రాకపోకలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు మాత్రం అసలు పట్టించుకోవడం లేదు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముమ్మరం

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** చేగుంట మండలం లోని వడియారం లో ఏర్పాటు చేసిన సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వడియారం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశలో ఉన్నందున త్వరితగతిన కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేసి మిల్లుకు ధాన్యం తరలించాలని నిర్వహకులను ఆదేశించారు.ప్రస్తుతం వరి ధాన్యం కొనుగోలు ముమ్మరంగా జరుగుచున్నావని గత యాసంగి సీజన్లో జిల్లాలో ఈ రోజు నాటికి. 1,34,5,66 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 410 కొనుగోలు కేంద్రాల్లో సుమారు ధాన్యం కొనుగోలు పూర్తికాలేదు కానీ ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,35,222,040 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం 54,246 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి ఇప్పటివరకు 382.43 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 148 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తయింది అని జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు .జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా త్వరగా కొనుగోలు పూర్తిచేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 34 బాయిల్డ్ 31 రా మిల్లులకు ధాన్యం కేటాయించడం జరిగిందన్నారు. దాన్యం కొనుగోలు వేగవంతం చేసినందుకు మన జిల్లా నుండి సిద్దిపేట జిల్లాకు పదివేల మెట్రిక్ టన్నులు మహబూబ్నగర్ జిల్లాకు 40,000 మెట్రిక్ టన్నులు దాన్యం పంపించడం జరిగిందన్నారు. ఈరోజు కమీషనర్ సివిల్ సప్లై హైదరాబాదు నుండి జోగులాంబ గద్వాల్ కు 10,000 మెట్రిక్ టన్నులు ఆర్డర్ రావడం జరిగిందని ఆర్డర్ను రేపటినుండి మెదక్ జిల్లా నుండి జోగులాంబ గద్వాల్ కు 10,000 మెట్రిక్ టన్నులు ధాన్యం పంపించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారుగా 600 పైగా లారీలు అందుబాటులో ఉన్నాయని ఇవి కాకుండా ఇతర జిల్లాల నుండి 150 లారీల వరకు తెప్పించడం జరిగింది అన్నారు. తద్వారా దాన్యం సేకరణ ప్రక్రియ వేగం అవుతుంది అన్నారు.పండించిన ప్రతిధాన్యంగింజ ప్రభుత్వము కొనుగోలు చేస్తుంది, అకాల వర్షాలకు రైతులు కంగారూపడకండి, ప్రతి రైతు పండిచిన ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు పూర్తి చేసే వరకు ప్రతి సెంటర్యూడా పని చేస్తుందని చెప్పారు.కలెక్టర్ వెంట, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నాటు సారా అమ్ముతూ పట్టుబడిన మహిళకు

# సంవత్సరం బైండోవర్



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** అర్బన్ గాంధీనగర్ లో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన జూపల్లి రాజవ్వ అనే మహిళ పై జగిత్యాల ఎక్సైజ్ స్టేషన్ లో కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందర ఒక సంవత్సర కాలానికి బైండోవర్ చేయగా. ఆమె బైండోవర్ నీ అతిక్రమిస్తు మరల గుడుంబా అమ్మడంతో ఆమెను ఎక్సైజ్ సిబ్బంది జగిత్యాల అర్బన్ తహసీల్దార్ ముందర హాజరు పరచగా, ఆమెకు 50,000 రూపాయలు జరిమానా విధించిగా జరిమానా చెల్లించింది.జగిత్యాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం,కలిగి ఉండటం,అమ్మడం,రవాణా చెయ్యడం నాటుసారా తయారీకి ముడిసరుకు రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల అబ్కారీ సీఐ సర్వేష్ తెలియచేశారు.

# ఏజిపి గ్యాస్ పైప్ లైన్ లపై తవ్వకాలు నిషేధం



**ఓజిలి (ప్రశ్న న్యూస్)** ఏజీ అండ్ పి ప్రథం వారి గ్యాస్ పైప్ లైన్ అత్తివరం, నాయుడు పేట, గూడూరు పరిసర ప్రాంతాలలో వేయ బడింది. వీటి మీద తవ్వకాలు చేపడితే అగ్ని ప్రమాదం సంభవించి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగే అవకాశాలు చాలా ఎక్కువ. కావున పైప్ లైన్ మీద ఏవైనా నిర్మాణ పనులు చేపడితే ముందు ఏజిపి గ్యాస్ యాజమాన్యానికి ముందుగా టోల్ ఫ్రీ నెంబర్ 1800 2022 999 ,7200108123 నెంబర్లకు సమాచారం తెలియజేయాలని పేర్కొన్నారు. సమాచారం తెలియజేయకుండా గ్యాస్ పైప్ లైన్ పైతవ్వకాలు, మర్మతులు చేపట్టిన అట్టివారిపై ఏజిపి యాజమాన్యం పి ఎన్ జి ఆర్ బి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చట్టం జరిమానా లేదా జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని పత్రిక ముఖంగా తెలిపారు.

# మానవత్వం చాటుకున్న మెగాబ్రదర్స్ సేవాసమితిసభ్యులు

**అనాథ మృతదేహానికి అంత్యక్రియలునిర్వహించి మెగాబ్రదర్స్ సేవాసమితిసభ్యులు**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో రమణయ్య (85 )అనే వృద్ధుడు ఆశ్రయం పొందుతున్నాడు. ఈ క్రమంలో రమణయ్య అనారోగ్యానికి గురై శుక్రవారం ఉదయం మృతి చెందారు. అతనికి సంబంధించిన వారు ఎవరు లేకపోవడంతో వృద్ధాశ్రమం నిర్వాహకురాలు కళ్యాణి మెగాబ్రదర్స్ సేవాసమితి సభ్యులకు రమణయ్య మృతి చెందిన విషయాన్ని తెలిపారు. దీంతో మెగాబ్రదర్స్ సేవాసమితి సభ్యులు, జనసైనికులు ఓంకార్, మోహన్, విజయ్, సనత్, వెంకటేష్, సుబ్బయ్యలు వృద్ధాశ్రమంకు చేరుకొని రమణయ్య మృతదేహాన్ని హిందూ సాంప్రదాయం ప్రకారం గూడూరు సాదుపేట సెంటర్లో ఉన్న స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా

# శ్రీశ్రీశ్రీ నాగరప్పమ్మ తిరునాళ్ళు

**- మండల నలుమూలాలను నుంచి**

**అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**



**ఓజిలి (ప్రశ్న న్యూస్ )** ఓజిలి గ్రామంలో శుక్రవారం గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నాగరప్పమ్మ అమ్మవారి తల్లీ ఉత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. వందలాదిగా



భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. తిరునాళ్ళు మహోత్సవం గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు, అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. గ్రామంలో పచ్చని వేపతోరణలతో అలంకరించి, మహిళలు అంబళ్లు, పొంగళ్ళు శ్రీశ్రీశ్రీ నాగరప్పమ్మ .గ్రామ దేవతకి నైవేద్యంగా పంచామృతం పండ్లు , పొంగళ్ళు, సమర్పించారు. అమ్మవారిని వేకువజామున. మేల్కొల్పి, పసుపు కుంకుమ, అభిషేకాలు, పంచామృతా భిషేకం, పాలాభిషేకం, మరియు వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి, ధూప దీప నైవేద్యాలతో పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి చీర సారె సమర్పించి, కృప కటాక్షాలు పొందారు. గ్రామంలో విద్యుత్ దీపాలంకరణతో గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నాగరప్పమ్మ తల్లి ప్రత్యేక పుష్పా లంకరణతో కోరిన కోరికలు తీర్చే. కొంగుబంగారంగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు చిన్నారులు, ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు అందుకుంటున్నారు. దీనితోపాటు ఆలయ కమిటీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విద్యుత్ అలంకరణ ఉత్సవాలకు వచ్చేవారిని అమితంగా ఆకర్షించింది. వంద లాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. డప్పు వాయిద్యాల నడుమ ఘనంగా శ్రీశ్రీశ్రీ నాగర్పమ్మ అమ్మవారిని ఊరేగిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, యువత, మహిళలు, గ్రామస్తులు తదితరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కారుణ్య మృతికి కారకులను

# కఠినంగా శిక్షించాలి

**- కళాశాలను తక్షణమే సీజ్ చేయాలి**

**- బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం జరగాలి**

**- టిపిసిసి ఎస్టి సెల్ స్టేట్ కోఆర్డినేటర్ తెల్లం నరేష్**



**భద్రాచలం (ప్రశ్న న్యూస్)** భద్రాచలం పట్టణంలోని మారుతి నర్సింగ్ కాలేజీలో కారుణ్య మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని టిపిసిసి ఎస్టి సెల్ స్టేట్ కోఆర్డినేటర్ తెల్లం నరేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నర్సింగ్ విద్యార్థిని కారుణ్య మృతి చెందటానికి గల కారకులను పోలీసులు గుర్తించాలని, నిందితులు ఎంతటి పెద్దవారైనా వారిని శిక్షించాలని కోరారు. ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకుండా అడ్డగోలుగా కళాశాలను నిర్వహిస్తున్నారని అందుకే ఇటువంటి సంఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. డబ్బు సంపాదనే ధ్యేయంగా తప్ప ఈ కళాశాలలో సౌకర్యాల కల్పన శూన్యమని ఆయన విమర్శించారు. విద్యార్థినికి బలమైన గాయాలైనప్పటికీ కళాశాల నిర్వాహకులు ఆధ్యాంతం ఎందుకు గోప్యంగా ఉంచారని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఉన్నత విద్యాశాఖ అధికారులు చొరవ చూపి కళాశాలను సందర్శించి లోప భూయిష్టమైన విద్యా విధానాన్ని పరిశీలించాలని, ప్రభుత్వం తక్షణమే కళాశాలను సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఫీజుల విషయంలో ప్రేమ చూపించే ఈ కళాశాల నిర్వాహకులు పేద విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. పెద్ద ఎత్తున స్కాలర్షిప్ లో అవకతవకలు కూడా చోటు చేసుకుంటున్నాయన్న ఆరోపణలు సైతం ఉన్నాయని వెల్లడించారు. మృతి చెందిన కారుణ్య కుటుంబ సభ్యులకు తగు న్యాయం చేయాలని, ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని తెల్లం కోరారు. కారుణ్య కుటుంబ సభ్యులకు తమ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు వెల్లడించారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే

# చట్టపరమైన చర్యలు తప్పవు

**- వాజేడు మండల పరిధిలో ఫెర్టిలైజర్ సీడ్ విక్రయ కేంద్రాలు**

**వాజేడు (ప్రశ్న న్యూస్ )** వాజేడు మండల పరిధిలోని అన్ని రకాల ఫెర్టిలైజర్ షాపు మరియు సీడ్స్ విక్రయ కేంద్రాల యజమానులను వాజేడు పోలీస్ స్టేషన్ కి పిలిపించి వారితో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి మీటింగులో రాబోయే వ్యవసాయ సీజన్ దృష్ట్యా నకిలీ విత్తనాల విక్రయాల గురించి ఆరా తీయడం జరిగింది మరియు ఎవరూ కూడా నకిలీ విత్తనాలు అమ్మరాదని, షాప్ యాజమానులందరూ తమ యొక్క ఫెర్టిలైజర్ షాపులను మరియు సీడ్స్ షాపులను సరైన పత్రాలతో, లైసెన్సులతో జాగ్రత్తగా నడుపుకోవాలని సూచించడం జరిగింది. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినా, కొనుగోలు చేసిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వెంకటాపురం సి.ఐ బండారి కుమార్ మరియు వాజేడు ఎస్.ఐ సిహెచ్.వెంకటేశ్వరరావు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# పాపం... ఆ ముగ్గురు

**విజయవాడ :** ఏపీలో ఎన్నికలు ముగిసాయి. ఫలితాల కోసం అభ్యర్థులు నిరీక్షిస్తున్నారు. పోలింగ్ కు, కౌంటింగ్ కు మధ్య మూడు వారాల సమయం ఉండడంతో అభ్యర్థులు రిలాక్స్ మూడ్ లోకి వెళ్లిపోయారు. కొందరు విదేశీ పర్యటనలకు వెళ్ళగా.. మరికొందరు విహారయాత్రలో మునిగిపోయారు. అయితే ఎన్నికలకు ముందే ఏపీకి చెందిన బిజెపి సీనియర్లు కనిపించకుండా పోయారు. ఎన్నికల ప్రచారంలో కానీ, క్యాంపెయినింగ్లో కానీ వారి జాడ లేకుండా పోయింది. ఫలితాల ప్రకటన తర్వాత వారు ఎలా రియాక్ట్ అవుతారన్నది చూడాలి.ఏపీ బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు ఈ ఎన్నికల్లో ఎక్కడా కనిపించలేదు. అసలు బిజెపి అభ్యర్థుల తరఫున కూడా ప్రచారం చేయలేదు. ఆది నుంచి టిడిపి తో బీజేపీ పొత్తును వీర్రాజు వ్యతిరేకించారు. అయితే అనూహ్యంగా ఆయనకు రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించి పురందేశ్వరిని తెరపైకి తెచ్చారు. టిడిపి తో పొత్తు కుదరడం, సీట్ల సర్దుబాటు వంటి అంశాల్లో కనీసం వీర్రాజుకు సంబంధం లేకుండా పోయింది. చివరకు సోము వీర్రాజు సొంత ప్రాంతమైన రాజమండ్రిలో పురందేశ్వరి పోటీ చేసినా ఆమెకు మద్దతు తెలపలేదు.మరో నేత విష్ణువర్ధన్ రెడ్డి జాడ సైతం ఈ ఎన్నికల్లో కనిపించలేదు. బిజెపిలో ఉండి వైసిపికి అనుకూలంగా పనిచేస్తారన్నది విష్ణువర్ధన్ రెడ్డి పై ఉన్న ఆరోపణ. ఈయన కూడా టిడిపి తో పొత్తుని వ్యతిరేకించారు. పొత్తు కుదిరిన తర్వాత హిందూపురం పార్లమెంట్ సీటు గురించి ప్రయత్నం చేశారు. కానీ ఈయన ప్రయత్నాలు ఏవి ఫలించలేదు. అయితే కూటమి మేనిఫెస్టో బిజెపికి సంబంధం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో కానీ, ఎలక్షన్ క్యాంపెయినింగ్ లో కానీ ఎక్కడా కనిపించలేదు.మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాత్రం అడపాదడపా మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో ఎన్డీఏ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తేల్చి చెప్పారు. విశాఖ ఎంపీ సీటును ఆశించిన ఆయన.. చివరి వరకు ప్రయత్నించారు. దక్కకపోయేసరికి అసంతృప్తికి గురయ్యారు. కానీ ఎక్కడా కూటమికి మద్దతుగా ప్రచారం చేయలేదు. బిజెపి అగ్ర నేతలు వచ్చినప్పుడు కూడా కనిపించలేదు. ఒకవేళ కూటమి గెలిస్తే ఈ నాయకుల పాత్ర ఏమిటి అన్నది కీలకంగా ఉంది. కూటమి ఓడిపోతే మాత్రం వీరి స్వరం పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# వైన్స్ షాపులో దొంగలు పడ్డారు

**పెద్దపల్లి** వైన్స్ షాప్ లో దొంగలు పడి లక్ష డెబ్బై వేల రూపాయలు ఎత్తుకెళ్లిన సంఘటన పెద్దపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని మల్లికార్జున వైన్ షాపులో రాత్రి ఓ దొంగ వైన్ షాప్ వెనుక వైపున ఉన్నా తలుపుల పగలగొట్టి వైన్ షాపులోకి ప్రవేశించి కౌంటర్ లో ఉన్న 1,70,000 రూపాయల నగదును దొంగ ఎత్తుకెళ్లినట్లు వైన్ షాప్ యజమాని తెలిపారు. ఈ తతంగమంతా అక్కడ ఉన్న సీసీ కెమెరాలలో రికార్డు అయింది. ఉదయాన్నే 10 గంటలకు యజమాని షాపు ఓపెన్ చేసేసరికి వస్తువులన్నీ చిందర వందరగా ఉండటంతో చోరీ జరిగిందని గమనించిన యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా వెంటనే పోలీసులు సంఘటన స్థలాన్ని, సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలించి యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని పెద్దపెల్లి ఏసిపి కృష్ణ పరిశీలించి త్వరలోనే దొంగను పట్టుకుంటామని వారు తెలిపారు.

# 6వ విడత ఎన్నికలకు అంతా సిద్ధం

**న్యూఢిల్లీ :** దేశ వ్యాప్తంగా జూన్ 1వ రకు మొత్తం ఏడు దశల్లో జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో ఇప్పటికే 5 దశలు పూర్తైన సంగతి తెలిసిందే. ఆరో దశ ఎన్నికలు శనివారం జరగనున్నాయి. ఆరో దశ లోక్‌సభ ఎన్నికలు దేశ రాజధాని ఢిల్లీతో సహా మొత్తం 7 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో 58 నియోజకవర్గాలకు జరగనున్నాయి. బీహార్ 8 సీట్లు, హర్యానా 10 సీట్లు, జమ్మూ కాశ్మీర్ 1 సీటు, జార్ఖండ్ 4 సీట్లు, ఢిల్లీ 7 సీట్లు, ఒడిశా 6 సీట్లు, ఉత్తరప్రదేశ్ 14 సీట్లు, పశ్చిమ బెంగాల్ 8 సీట్లకుగానూ.. మొత్తం 889 మంది అభ్యర్థులు పోటీ చేయనున్నారు. లాజిస్టికల్, కమ్యూనికేషన్ అండ్ కనెక్టివిటీకి సంబంధించి అడ్డంకుల కారణంగా గత నెలలో ఎన్నికల సంఘం జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్-రాజౌరీ లోక్‌సభ స్థానానికి పోలింగ్ తేదీని మే 7 నుంచి మే 25 మార్చింది. ఇక రేపు జరగనున్న ఆరో దశ ఎన్నికలకు ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. మే 25న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.6వ దశ ఎన్నికలకు ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 14 పార్లమెంటరీ నియోజకవర్గాల నుంచి 470, హర్యానాలో 10 నియోజకవర్గాల నుంచి 370 నామినేషన్లు వచ్చాయి. ఈ దశలో ఒక్కో పార్లమెంటరీ నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థుల సగటు సంఖ్య 15 అని పోల్ బాడీ పేర్కొంది. ఏడు దశల ఎన్నికలు పూర్తైన తర్వాత జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇక అదే రోజు ఫలితాలను కూడా ప్రకటించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తుంది.8 రాష్ట్రాల్లో 58 నియోజకవర్గాలకు పోలింగ్ జరగనుంది. ఇక ఈ ఆరో దశలో 869 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. అయితే ఈసారి అందరి దృష్టి ఢిల్లీపైనే ఉంది. హస్తినలో బీజేపీ ముమ్మర ప్రచారం నిర్వహించడం, ఆప్ అధినేత కేజ్రీవాల్ అరెస్టై బెయిల్‌పై బయటకు రావడం లాంటి అంశాలతో ఢిల్లీలో ఎవరు గెలుస్తారన్న ఆసక్తి మరింత పెరిగింది. ఇప్పటికే కేజ్రీవాల్ మీడియా సమావేశాలు నిర్వహించారు

# 35 లక్షల విలువైన చక్కెరను కోతులు తినేసాయట

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని అలీఘర్‌లో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇక్కడ కోతులు ఒక్క నెల రోజుల్లోనే రూ.35 లక్షల విలువైన చక్కెరను మాయం చేశాయి. ఈ మేరకు ఓ మిల్లు అధికారులు ఆడిట్ రిపోర్టు తయారు చేశారు. అలీఘర్‌లో ఉన్న బందర్ సాథ షుగర్ మిల్లులో 30 రోజుల్లోనే రూ.35 లక్షల విలువైన 11 వందల క్వింటాళ్లకు పైగా చక్కెర కనపించకుండా పోయింది. దీంతో కోతులు ఆ చక్కెర మొత్తం తినేశాయని ది కిసాన్ సహకరి షుగర్ మిల్స్ లిమిటెడ్ ఆడిట్ నివేదికలో అధికారులు పేర్కొన్నారు. ఈ ఘరనా మోసంలో మేనేజర్, అకౌంట్స్ అధికారి సహా ఆరుగురిని దోషులుగా నిర్ధారించారు. ఇంత పెద్ద మొత్తంలో చక్కెరను కోతులు తినడం, వర్షం కారణంగా చెడిపోవడం అనే సాకులతో పెద్ద మొత్తంలో చక్కెర కుంభకోణాన్ని తెరలేపారు. ఆడిట్ నివేదికలో పేర్కొన్న వారి నుండి డబ్బును రికవరీ చేస్తామని దర్యాప్తు అధికారులు తెలిపారు. ఇటీవల ది కిసాన్ కోఆపరేటివ్ షుగర్ మిల్ లిమిటెడ్‌ను జిల్లా ఆడిట్ అధికారి, సహకార సంఘాలు, పంచాయతీ ఆడిట్ అధికారులు ఆడిట్ చేశారు. ఆడిట్ సందర్భంగా మార్చి 31 2024 వరకు సాథా షుగర్ మిల్లు క్లోజింగ్ స్టాక్‌ను పరిశీలించారు. నివేదిక ప్రకారం, చక్కెర నిల్వలు ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 2023 వరకు లెక్కలు సరిపోయాయి. దీని తర్వాత 2024 ఫిబ్రవరిలో చక్కెర నిల్వ 1538.37 క్వింటాళ్లు కాగా, ఆ తర్వాత నెలలో కేవలం 401.37 క్వింటాళ్లు మాత్రమే ఉన్నట్లు లెక్కల్లో చూపారు. కోతులు, అధిక వర్షం కారణంగా 1137 క్వింటాళ్ల పంచదార పాడైందని ఆడిట్ నివేదికలో పేర్కొన్నారు.

పైగా మార్చి నెల స్టాక్ అసలు లెక్కల్లో చూపలేదు. దీంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.క్వింటా షుగర్ ప్రస్తుత మార్కెట్ ధర రూ.3100. ఆ ప్రకారం మొత్తం 1137 క్వింటాళ్ల చక్కెరపై సంస్థకు రూ.35 లక్షల 24 వేల 700 నష్టం వాటిల్లిందని సహకార సంఘాల అసిస్టెంట్ ఆడిట్ అధికారి వినోద్ కుమార్ సింగ్ నివేదికలో తెలిపారు. దీనికి ప్రిన్సిపల్ మేనేజర్ రాహుల్ యాదవ్, చీఫ్ అకౌంట్ ఆఫీసర్ ఓంప్రకాష్ ఓంప్రకాష్, కెమికల్స్ మేనేజర్ వినోద్ ఎంకే శర్మ, అకౌంటెంట్ మహిపాల్ సింగ్, ఇన్‌ఛార్జ్ సెక్యూరిటీ ఆఫీసర్ దల్వీర్ సింగ్, వేర్‌హౌస్ కీపర్ గులాబ్ సింగ్ బాధ్యులుగా తేల్చారు. వీరి నుంచి డబ్బు రికవరీ చేసి, ఆడిట్ నివేదికను లక్నోలోని చెరకు కమిషనర్, డిప్యూటీ డైరెక్టర్ షుగర్ మిల్స్ అసోసియేషన్‌కు దర్యాప్తు అధికారులు పంపనున్నారు.

# కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం

**హైదరాబాద్** యూనివర్సిటీ విద్యార్థిని పల్లి బఠాణీ లు అమ్ముకునే వ్యక్తిగా కించపరించిన మాజీ మంత్రి కేటీఆర్ క్షమాపణ చెప్పాలని నిరుద్యోగ జేఏసీ ఛైర్మెన్ మానవత రాయ్ డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలను నిరసిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ లో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిట్స్ పిలాని లో చదువుకున్న వారు ప్రజలకు సేవ చేసే రాజకీయాల లో ఎవరు లేరని, ఉస్మానియా యూనివర్సిటీ లో చదువుకున్న పివి నరసింహ రావు, జైపాల్ రెడ్డి లాంటి ఎంతో మంది రాజకీయ పదువులలో ఉండి ప్రజలకు సేవ చేశారని గుర్తుచేశారు.

ఎంతో మంది యూనివర్సిటీ విద్యార్థులు ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్నను పల్లి బఠాణీ అమ్ముకేన్ వ్యక్తిగా కిచపరిచిన కేటీఆర్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులను అవమానించినట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తీర్పునిచ్చిన వారింకా తమ పంతాను మార్చుకోకుండా తమ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని అన్నారు. కేటీఆర్ వెంటనే ప్రభుత్వ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# త్వరలో తలనే మార్చేసిన ప్రక్రియ

**న్యూయార్క్ :** వైద్య పరిజ్ఞానం రోజు రోజుకూ కొత్త పుంతలు తొక్కుతోంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తూ వైద్యరంగంలో అనేక వ్యాధులకు చికిత్స చేస్తున్నారు. మరోవైపు అవయవాలను మార్పిడి చేస్తున్నారు. కళ్లు, చేతులు, కిడ్నీలు, గుండె, లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్లు ఇప్పటికే జరుగుతున్నాయి. ఇటీవల జంతువుల అవయవాలను కూడా మనుషులకు అమర్చే ప్రయత్నం జరుగుతోంది. తాజాగా ఓ మెడికల్ స్టార్టప్ కంపెనీ ఏకంగా తలనే మార్చే శస్త్ర చికిత్సను అభివృద్ధి చేస్తోంది. ఇది సఫలమైతే చికిత్స లేని వ్యాధులతో పోరాడుతున్న రోగులకు కొత్త జీవితం అందించవచ్చని వైద్యులు పేర్కొంటున్నారు.అమెరికాలోని బ్రెయిన్ బ్రిడ్జ్, న్యూరోసైన్స్, బయో మెడికల్ ఇంజనీరింగ్ స్టార్టప్ ప్రపంచంలోనే తొలిసారిగా తల మార్పిడి వ్యవస్థను అభివృద్ధి చేసే ప్రక్రియ చేపడుతున్నట్లు ప్రకటించింది. అయితే ఈ కంపెనీ ఇప్పటికే రహస్యంగా ఈ ప్రయోగాలు చేస్తోంది. తాము చేస్తున్న ఈ సరికొత్త వైద్యం గురించి ప్రపంచం తెలుసుకోవాలన్న ఉద్దేశంతో అధికారికంగా ప్రకటించారు.చికిత్స లేని, చేయలేని స్టేజ్ 4లో ఉన్న కేన్సర్, పక్షవాతం, అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి న్యూరోడెజనరేటివ్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు కొత్త జీవితం అందించడమే లక్ష్యంగా ఈ ప్రయోగానికి నాంది పలికినట్లు బ్రెయిన్ బ్రిడ్జ్ స్టార్టప్ పేర్కొంది. చిత్త వైకల్యంతో బాధపడుతున్న రోగి తలను ఆరోగ్యకరమైన బ్రెయిన్డ్ డోనర్ బాడీతో మార్పిడి చేయడం ఈ సరికొత్త వైద్య విధాన ప్రక్రియలో ఉంటుంది.తల మార్పిడి శస్త్రచికిత్సకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో సంచలనం రేకెత్తించింది. ఇందులో రెండు రోబోటిక్ బాడీలకు ఏకకాలంలో శస్త్ర చికిత్స చేస్తున్న రెండు స్వయం ప్రతిపత్త రోబోలు కనిపిస్తాయి. ఇక్కడ ఒకరి నుంచి తలను తీసి మరో రోబోటిక్ శరీరంలోకి మార్పిడి చేస్తారు. ఇది చూడడానికి హాలీవుడ్ రేంజ్ సన్నివేశంలా కనిపిస్తుంది. ఇలాంటి అత్యాధునిక శస్త్రచికిత్సపైనే న్యూరబుల్, ఎమోటివ్, కెర్నల్ అండ్ నెక్స్ట్ మైండ్, బ్రెయిన్ కంప్యూటర్ ఇంటర్ ఫేస్ వంటి కంపెనీలు వర్క్ చేస్తున్నాయి.శస్త్ర చికిత్స విధానంపై బ్రెయిన్ బ్రిడ్జ్‌లోని ప్రాజెక్ట్ లీడ్ హషేమ్ అల్-మైలీ ప్రాజెక్టు గురించిన కీలక విషయాలు వెల్లడించారు. తాము మెదడు కణాల క్షీణతను నివారించేలా అతుకులు లేకుండా తల మార్పిడి చేసేందుకు హైస్పీడ్ రోబోటిక్ సిస్టం వినియోగించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఉన్న అధునాతన ఏఐ అల్గారిథమ్‌లు శస్త్ర చికిత్సలో నరాలు, రక్తనాళాలతోపాటు వెన్నుపామును కచ్చితంగా తిరిగి కనెక్ట్ చేయడంలో రోబోలకు మార్గనిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టును విస్తృతమైన శాస్త్రీయ పరిశోధనల ఆధారంగా రూపొందించమని చెప్పారు. ఇది సక్సెస్ అయితే వైద్య సరిహద్దులను చెరిపేస్తుందన్నారు. ప్రాణాంతక వ్యాధులతో పోరాడుతున్న వారి ప్రాణాలను రక్షించడంతోపాటు వినూత్న పరిష్కారాలు అందిస్తుందని తెలిపారు.

# ప్రెసిడెంట్ రేసులో ట్రంప్...

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో రిపబ్లికన్ పార్టీ తరపున డోనాల్డ్ ట్రంప్‌కు గట్టి పోటీ ఇచ్చిన నిక్కీ హేలీ ఎట్టకేలకు ట్రంప్‌కు మద్దతు ప్రకటించారు. రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో తాను ట్రంప్‌కే ఓటు వేస్తానని స్పష్టం చేశారు. హడ్సన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వాషింగ్‌టన్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈమేరకు ప్రకటన చేశారు.నిక్కీహేలీ అధ్యక్ష రేసులో రిపబ్లిక్ పార్టీ తరపున నిలిచారు. అయితే వివిధ రాష్ట్రాల్లో జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో ట్రంప్ కన్నా తక్కువ ఓట్లు సాధించారు. దీంతో చేసేది లేక పోటీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. చివరకు పార్టీ అభ్యర్థిగా ట్రంప్ ఖరారయ్యాడు. అయితే పోటీ నుంచి తప్పుకున్న నిక్కీ హేలీ.. ట్రంప్ గురించి ఒక్క మాట మాట్లాడలేదు. మద్దతు ఇస్తానని కూడా తెలుపలేదు. దీంతో చాలా మంది ఆమె మద్దతు ట్రంప్‌కు దక్కదని భావించారు. నిక్కీ మద్దతు దారులు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడతారేమో అన్న అనుమానాలు వచ్చాయి. కానీ ఎట్టకేలకు ఆమె మౌనం వీడారు. అనుమానాలను పటాపంచలు చేశారు. రిపబ్లికన్ పార్టీ ఏకతాటిపై ఉందన్న సందేశాన్ని ఇచ్చారు. హేలీ మాట్లాడుతూ అధ్యక్ష ఎన్నికల రేసులో తనకు అండగా నిలిచిన మద్దతుదారులను ట్రంప్ ఇపుపడు తనవైపు తిప్పుకోవాలని సూచించారు. వారి మద్దతు కూడగట్టడం కోసం ఆయన శ్రమించాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. గుడ్డిగా వారంతా తన వెనకాలే ఉంటారని ట్రంప్ అనుకుంటే పొరపాటే అవుతుందని పేర్కొన్నారు. ప్రైమరి ఎన్నికల రేసులో నిలిచిన సమయంలో హేలీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్‌పై వ్యక్తిగత విమర్శలు కూడా చేశారు. పోటీ నుంచి తప్పుకున్నాక ట్రంప్‌వైపు నిలబడలేదు. దీంతో రిపబ్లికన్ పార్టీ చీలిపోతుందన్న అనుమానాలు కూడా వచ్చాయి. కానీ ఎట్టకేలకు మద్దతు ప్రకటించారు. కానీ, తన మద్దతుదారులను బైడెన్ తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాడని నిక్కీహేలీ తెలిపారు.ఇదిలా ఉండగా, నిక్కీహేలీ అధ్యక్షుడు బైడెన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అమెరికా?మెక్సికో సరిహద్దు వివాదాన్ని ఉదహరిస్తూ బైడెన విదేశాంగ విధానాన్ని తపుప పట్టారు.

# రివర్స్‌లో ఏపీ రాజకీయాలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేస్ రాజకీయాలు రివర్స్ లో కనిపిస్తున్నాయి. 2019 ఎన్నికలప్పుడు ఏం జిరగిందో ఇప్పుడు అలాగే జరుగుతున్నట్లుగా కళ్ల ముందు కనిపిస్తోంది. అప్పట్లో అధికార పార్టీగా ఉన్న టీడీపీ ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలు చేసింది. ఇప్పుడు అధికార పార్టీగా ఉన్న వైఎస్‌ఆర్‌సీపీ అదే పని చేస్తోంది. ఎన్నికలు సక్రమంగా జరగలేదని అప్పట్లో టీడీపీ అధినేత చంద్రబాబు సీఈవోగా ఉన్న గోపాల కృష్ణ ద్వివేదీ ఆఫీసుకు వెళ్లి మరీ ఫైరయ్యారు. ఇప్పుడు సీఈవో ముఖేష్ కుమార్ మీనాపై వైఎస్‌ఆర్‌సీపీ నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. అప్పట్లో చంద్రబాబు ఎన్ని జరిగినా తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేసేవారు. ఇప్పుడు వైఎస్‌ఆర్‌సీపీ కూడా అదే అంటోంది. పోలింగ్ ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేస్తూనే.. తమ ఫ్లాగ్ షిప్ నినాదం 175కి 175 గెలుస్తామని అంటోంది. అయితే ఈ పరిణామాలు మాత్రం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమవుతున్నాయి. ఎన్నికల సంఘం ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాపై వైఎస్‌ఆర్‌సీపీ తీవ్ర ఆగ్రహంతో ఉంది. ఆయనపై తీవ్ర ఆరోపణలు చేస్తోంది. టీడీపీతో కుమ్మక్కయి ఆయన ఎన్నికలు నిర్వహించారని అంటున్నారు. పల్నాడులో ఘర్షణలకు ఆయనే కారణం అని ఆరోపిస్తున్నారు. ఎన్నికలకు ముందు అధికారుల్ని మార్చారని.. వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేసిన దృశ్యాలు వెలుగులోకి రావడం వైసీపీ ఆగ్రహాన్ని మరింతగా పెంచింది. ఎందుకంటే పోలింగ్ బూత్‌ల లోపల ఏం జరిగిందన్న సీసీ కెమెరా దృశ్యాలు సాధారణంగా బయటకు రావు. అలా వచ్చాయంటే ఖచ్చితంగా ఈసీ ఆఫీసు నుంచే రావాల్సి ఉంటుంది. ఎలా వచ్చిందో తెలియదు కానీ వీడియో పది రోజుల తర్వాత బయటకు వచ్చింది. ఈ వీడియో బయటకు రావడాన్ని వైసీపీ తీవ్రంగా ఆక్షేపించింది. టీడీపీతో సీఈవో కుమ్మక్కయ్యారన్నదానికి ఇంత కన్నా సాక్ష్యం ఏముంటుందని అంబటి రాంబాబు అంటున్నారు. పలు చోట్ల రీపోలింగ్ కు అడిగినా ఇవ్వడం లేదు.. ఆయా చోట్ల జరిగిన ఘర్షణల వీడియోలను సోషల్ మీడియాలో విడుదల చేస్తున్నారు. అయితే పోలింగ్ బాగా జరిగిందని ఈవీఎంలు ధ్వంసం చేసినా ఓట్లు ఎక్కడికి పోలేదని..ఆయా చోట్ల మళ్లీ కొత్త ఈవీఎంలతో పోలింగ్ కొనసాగించామని చెబుతున్నారు. ఇప్పటి వరకూ ఒక్క చోట కూడా రీపోలింగ్ కు ఆర్వోలు సిఫారసు చేయలేదు. సీఈవో కూడా అనుమతి ఇవ్వలేదు. అందుకే ఈసీ పక్షపాతిగా పని చేస్తున్నారని ఇప్పటికే నిష్పక్షపాతంగా పని చేయాలని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పలుమార్లు వ్యాఖ్యలు చేశారు. 2019లో అధికార పార్టీగా ఎన్నికలకు వెళ్లిన తెలుగుదేశం పార్టీ కూడా అప్పటి సీఈవోపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఎన్నికల అధికారిగా గోపాలకృష్ణ ద్వివేదీ ఉండేవారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుండి తెలుగుదేశం పార్టీ తమపై పక్షపాతం చూపిస్తున్నారని ఆరోపణలు ప్రారంభించింది. డీజీపీ, ఇంటలిజెన్స్ చీఫ్ సహా చాలా జిల్లాల్లో ఎస్పీలను మార్చేశారు. చివరికి చీఫ్ సెక్రటరీని కూడా మార్చేశారు. చీఫ్ సెక్రటరీగా ఎల్వీ సుబ్రహ్మణ్యాన్ని ఎన్నికలకు ముందు నియమించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో సీఎంగా చంద్రబాబు ఆదేశాలను పాటించాల్సిన అవసరం లేకుండా పోయింది. వైఎస్ వివేకా హత్య కేసును దర్యాప్తు చేస్తున్న కడప ఎస్పీని కూడా ఈసీ బదిలీ చేసింది. అలాగే ఎన్నికల ప్రక్రియలో లోపాలపై టీడీపీ మండిపడింది. పోలింగ్ రోజు కొన్ని వందల చోట్ల ఈవీఎం మెషిన్లలో లోపాలు బయట పడ్డాయి. ఈ కారణంగా పోలింగ్ కూడా ఆలస్యమయింది. ఈ పరిణామాలన్నింటితో ఈసీపై చంద్రబాబు విరుచుకుపడ్డారు. సీఈవో కార్యాలయానికి వెళ్లి ధర్నా చేసినంత పని చేశారు. పైగా మొదటి విడతలోనే ఎన్నికలు పూర్తయ్యాయి. కౌంటింగ్ కు రెండు నెలలకు పైగా సమయం ఉన్నా.. చీఫ్ మినిస్టర్ గా ఏమీ చేయడానికి ఈసీ అనుమతులు ఇవ్వలేదు. అందుకే అప్పట్లో ఎన్నికల సంఘంపై టీడీపీ తీవ్రంగా విరుచుకుపడింది. ఎన్నికల ప్రక్రియపై ఏదైనా రాజకీయ పార్టీ అనుమానం వ్యక్తం చేస్తే.. రాజకీయ వర్గాలతో పాటు సామాన్య ప్రజల్లోనూ ఓ రకమైన నెగెటివ్ ప్రచారం ప్రారంభమవుతుంది. అప్పుడే ఓటమికి కారణాలు చెబుతున్నారన్న అభిప్రాయం బలపడుతుంది. తెలుగుదేశం పార్టీకి 2019లో ఇలాంటి అనుభవమే ఎదురయింది. అప్పట్లో ఈసీ పని తీరును వైసీపీ నేతలు విమర్శించలేదు. పైగా బాగా పని చేసిందని కితాబిచ్చారు కూడా. ఓటమికి కారణాలు చెబుతున్నారని వైసీపీ నేతలు టీడీపీపై విరుచుకుపడేవారు. ఇప్పుడు అదే పరిస్థితి వైఎస్‌ఆర్‌సీపీకి వచ్చింది. పల్నాడు, చిత్తూరు, తాడిపత్రి వంటి చోట్ల జరిగిన దాడుల వ్యవహారంలో మొత్తం వైసీపీదే తప్పని నిందిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో రిగ్గింగ్ చేసిందని ఆరోపిస్తున్నారు. టీడీపీ భారీగా రిగ్గింగ్ చేసిందన్న అభిప్రాయాన్ని సోషల్ మీడియాలో గట్టిగా వినిపిస్తోంది. ఎక్స్ లో ట్రెండింగ్ లోకి కూడా తెచ్చారు. అయితే టీడీపీ మాత్రం.. ఇవన్నీ వైసీపీ ఓటమికి కారణాలుగా ముందే చెబుతోందని .. అంటున్నారు. 2019లో ఈసీ ఇంత కంటే యాక్టివ్? గా ఉందని అప్పుడు ఎందుకు కరెక్ట్ గా ఉందని అనిపించిందని ప్రశ్నిస్తున్నారు. కొసమెరుపేమిటంటే అప్పట్లో చంద్రగిరి నియోజకవర్గంలో నాలుగు బూత్ లలో రిగ్గింగ్ జరిగిందని వైసీపీ నేతల డిమాండ్ తో రీపోలింగ్ నిర్వహించారు. కానీ ఇప్పుడు అలాంటి డిమాండ్లు ఉన్నా ఈసీ పట్టించుకోవడం లేదు. వైసీపీ చేస్తున్న ఆరోపణలతో ఆ పార్టీ ఓటమికి కారణాలు వెదుక్కుంటోందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే వైసీపీ నేతలు మాత్రం గెలిచి తీరుతున్నామని గట్టిగా చెబుతున్నారు. రెండో సారి సీఎంగా జగన్ ప్రమాణ స్వీకార తేదీని ప్రకటించారు.

ముహుర్తాన్ని ప్రకటించారు. ప్లేస్ ను జగన్ ముందే ప్రకటించారు. విశాఖలో హోటల్స్ కూడా బుక్ చేసుకున్నామని.. బోగాపురంలో ప్రమాణస్వీకార స్థలాన్ని సీఎస్ జవహర్ రెడ్డి కూడా పరిశీలించారని అంటున్నారు. అయితే ఇవన్నీ మైండ్ గేమ్ కోసమేనని.. వైసీపీ ఓడిపోతుందని వారికి కూడా తెలుసని.. టీడీపీ నేతలు కౌంటర్ ఇస్తున్నారు. కారణం ఏదైనా ఈ సారి ఎన్నికలు అచ్చంగా 2019లో జరిగినట్లే కనిపిసున్నాయి. ఫలితాలు ఎలా ఉంటాయో జూన్ నాలుగో తేదీన క్లారిటీ వస్తుంది.

# లాభాల బాటలో పడిన టీజీఎస్ ఆర్టీసీ

**హైదరాబాద్ :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యానికి మంచి స్పందన లభిస్తోంది. మహిళల ప్రయాణ ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు అందుబాటులోకి తెచ్చిన ఈ పథకాన్ని.. మహిళలు, బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్లు ఉపయోగించుకుంటున్నారు. అయితే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మహాలక్ష్మి ఉచిత ప్రయాణాలతో ప్రయాణికుల రద్దీ రెట్టింపు అయింది. పెరిగిన ప్రయాణికుల సౌలభ్యం కోసం కొత్త బస్సుల కొనుగోలుపై టీఎస్ ఆర్టీసీ దృష్టిపెట్టింది. రోజువారి ఆర్టీసీ ప్రయాణికుల సంఖ్య దాదాపు 20 లక్షలకు పెరిగింది. గ్రేటర్ జోన్ పరిధిలో ఆర్టీసీ ప్రస్తుతం 2900 బస్సులను నడిపిస్తోంది. ఈ సంవత్సరం చివరి నాటికి గ్రేటర్ జోన్ లో బస్సుల సంఖ్యను 3500కు పెరగాలని టీఎస్ ఆర్టీసీ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఎలక్ట్రికల్, డీజిల్ బస్సులను పెంచుకునే దిశగా ఆర్టీసీ సంస్థ కసరత్తు చేస్తోంది.మొన్న జరిగిన ఎన్నికల పుణ్యమా అని టీఎస్ ఆర్టీసీ కి లాభాల పంట పండింది. పొరుగు రాష్ట్రాలలో ఓటు హక్కు ఉన్న హైదరాబాద్ నగర వాసులు భారీ సంఖ్యలో ఓట్లేయడానికి బస్సుల ద్వారా వెళ్లొచ్చారు. దాదాపు 54 లక్షలకు పైగా ప్రయాణించారు. దీనితో టీఎస్ ఆర్టీసీకి రూ.24.22 కోట్ల ఆదాయం వచ్చింది. ఒక పక్క మహిళలకు ఉచిత ప్రయాణ రాయితీని ఇస్తూనే మరో పక్క సంస్థ ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషిస్తోంది. టీఎస్ ఆర్టీసీలో గరిష్ఠంగా రోజుకు 55 లక్షల మంది ప్రయాణాలు సాగిస్తున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయంతో ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో సీట్ల భర్తీ నిష్పత్తి (ఆక్యుపెన్సీ రేషియో- ఓఆర్) 95-120 శాతం వరకు నమోదవుతోంది. స్త్రీలకు ఉచితం లేని సూపర్‌లగ్జరీ, డీలక్స్, ఏసీ బస్సుల్లో ఓఆర్ 65-70 శాతం వరకు ఉంటున్నట్లు తెలుస్తోంది. ఈ బస్సుల్లోనూ ఆక్యుపెన్సీ రేషియో శాతం పెంచుకోగలిగితే ఆదాయం పెరుగుతుందని సంస్థ భావిస్తోంది. ఇందుకోసం రూట్ల వారీగా అదనపు ఆదాయానికి ఉన్న అవకాశాల్ని గుర్తించడంపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దృష్టి పెట్టింది. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ల దగ్గర ప్రైవేట్ బస్సులు, ప్రైవేట్ వాహనాలు ఆగకుండా చూడటం, డిమాండ్ ఉన్న రూట్లలో డీలక్స్, సూపర్‌లగ్జరీ, ఏసీ సర్వీసుల్ని అధికంగా నడపడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్-శ్రీశైలం మధ్య గతంలో సూపర్‌లగ్జరీ బస్సులు మాత్రమే ఉండేవి. ఇటీవల ఏసీ బస్సుల్ని సంస్థ ప్రవేశపెట్టింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణికులకు కొత్త సౌకర్యంతో పాటు సంస్థకు ఆదాయం పెరిగింది. ఇదే తరహా ప్రయోగాల్ని మరికొన్ని రూట్లలో చేసేందుకు టీఎస్‌ఆర్టీసీ కసరత్తు చేస్తోంది.ప్రయాణికుల డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని జూన్ 15 నాటికి నగరంలో 150 కొత్త బస్సులు రోడ్లపైకి తీసుకొచ్చే దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వీటిలో 125 మెట్రో డీలక్స్ బస్సులు, 25 ఎలక్ట్రిక్ బస్సులు ఉండనున్నట్లు, వీటిని విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారు. మరో ఆరు నెలల్లో గ్రేటర్‌లో దశలవారీగా 450 ఎలక్ట్రిక్ బస్సులు తెస్తామని ఇప్పటికే ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రకటించారు. అయితే ఎలక్ట్రిక్ బస్సుల రాక ఆలస్యం అవుతుండడంతో ఈలోపు డీజిల్ బస్సులను సమకూర్చుకోవడంపై టీఎస్ ఆర్టీసీ దృష్టిసారించింది. నగరంలో ప్రస్తుతం 2 వేల 850 బస్సులు తిరుగుతున్నాయి. కానీ 7 వేల 500ల వరకు బస్సులు అవసరం అని ఆర్టీసీ నివేదికలు చెబుతున్నాయి. తిరిగి బస్సులు పెరిగితే మళ్లీ ప్రయాణికులతో పాటు పాస్‌లు పెరుగుతాయని ప్రజా రవాణా నిపుణులు పేర్కొంటున్నారు. బస్సులు తక్కువగా ఉండడంతో చాలామంది వ్యక్తిగత వాహనాలు వినియోగిస్తున్నారు. దీంతో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు ఎక్కువైనట్లు తెలుస్తుంది.జూన్‌లో వచ్చే 125 మెట్రో డీలక్స్ బస్సుల్లో 2/2 సీటింగ్ సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని ఓ ఉన్నతాధికారి తెలిపారు. బస్సుల సంఖ్య పెరిగితే రోజువారీ ప్రయాణికుల సంఖ్య 30 లక్షలకు చేరే అవకాశముంటుందని ఆర్టీసీ భావిస్తోంది. ప్రధానంగా శివారు ప్రాంతాలు విస్తరిస్తున్న నేపథ్యంలో అన్ని ప్రాంతాలను కలుపుతూ ఆర్టీసీ బస్సుల రూట్ మ్యాప్‌లను అందుబాటులోకి తేవాల్సి ఉందన్నారు. ఫలితంగా రోడ్లపై సొంత వాహనాల రద్దీని కొంతమేర తగ్గించే అవకాశాలుంటాయని రవాణా రంగ నిపుణులు చెబుతున్నారు. ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా బస్సులు లేకపోవడంతో గ్రేటర్‌ల ప్రైవేట్ వాహనాల సంఖ్య పెరుగుతున్నదన్నారు.. నగరంలో ఆర్టీసీ బస్సులు సమయానుకూలంగా నడపకపోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కార్యాలయాల సమయంలో బస్సుల సంఖ్య తక్కువ ఉండడం, రద్దీ ఎక్కువగా ఉండడంతో చాలామంది బస్సులు ఎక్కడం లేదు. ప్రధానంగా రాత్రి సమయాల్లో బస్సుల్లేక ప్రయాణికులు ఆటోలను, క్యాబ్‌లను ఆశ్రయిస్తున్నారు. దీంతో సంస్థ ఆదాయానికి గండిపడుతోంది. సమయానుకూలంగా పీక్ అవర్స్‌లలో బస్సులు నడపడంతో పాటు కొత్త మార్గాల్లో కూడా బస్సులను నడిపితే ఆదాయం పెంచుకునే అవకాశముంది.

# తాడిపత్రిలో మంటలు ఆర్పేదెవరు..?

**అనంతపురం :** మాచర్ల నియోజకవర్గంలో కేసులు నమోదయ్యాయి. పల్నాడులో అనేక ఘర్షణలు చోటు చేసుకున్నాయి. కేవలం పల్నాడు మాత్రమే కాదు.. తాడిపత్రిలోనూ ఇదే తరహాలో ఘటనలు జరిగాయి. వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డిల మధ్య ఆధిపత్య పోరు సాగుతోంది. అక్కడ కూడా పెద్దయెత్తున ఘర్షణలు చెలరేగాయి. అయితే అక్కడ కూడా పోలీసులు ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డిపైనా, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి, ఆయన కుమారుడు అస్మిత్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే వారిని ఇంతవరకూ అదుపులోకి తీసుకోలేదు. మాచర్లలో ఈవీఎంలు ధ్వంసం చేశారన్న కారణంతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశించడంతోనే ఆయనకోసం వేట మొదలుపెట్టారు. కానీ తాడిపత్రిలో అలా కాదు. ఇద్దరు పెద్దమనుషులను గౌరవంగా ఇతర ప్రాంతాలకు పోలీసులే తరలించారు. ఎందుకు వారిని అరెస్టు చేయలేదన్న ప్రశ్నలు సహజంగానే తలెత్తుతున్నాయి. కౌంటింగ్ సమయంలో తిరిగి ఘర్షణలు చెలరేగే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించినా వారిని గృహనిర్భంధానికే పరిమితం చేశారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఆయన కుమారుడు అస్మిత్ రెడ్డిలను పోలీసులే దగ్గరుండి హైదరాబాద్ లో వదిలేసి వెళ్లిపోయారు. నిజానికి పల్నాడు కు మించి తాడిపత్రిలో కౌంటింగ్ రోజు ఘర్షణలు తలెత్తే అవకాశముందని ఇంటలిజెన్స్ నివేదికలు చెబుతున్నాయి. అక్కడ అదనపు బలగాలను కూడా ముందుగానే దించారు. పోలీసులు పెద్దయెత్తున మొహరించారు. కానీ అక్కడి ఘర్షణలు నివారించడానికి ఈ బలగాలు సరిపోతాయా? అన్నదే అసలు ప్రశ్న. గ్రామాల్లో ఇప్పటికీ సమయం కోసం రెండు వర్గాలు వేచి ఉన్నాయి. వారి మధ్య అడ్డుగోడ నిర్మించాలంటే ఇప్పటికిప్పుడు సాధ్యం కాదు. అదే ఇప్పుడు పోలీసు వర్గాల్లో కూడా ఆందోళన చెందుతున్న విషయం. గెలుపోటములు పక్కన పెట్టి మరీ గొడవలకు దిగడం అక్కడ సాధారణం కావడంతో పోలీసులు నిరంతరం నిఘా ఉంచాలి. నేతల ఫోన్ల దగ్గర నుంచి వారి ప్రధాన అనుచరుల కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలంటూ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందినట్లు తెలిసింది.ఎన్నికల కౌంటింగ్ ఇంకా పదకొండు రోజులు మాత్రమే సమయం ఉంది. ఈ పన్నెండు రోజులే కాదు.. కౌంటింగ్ రోజు తర్వాత కూడా అక్కడ బితుబితుకుమంటూ బతుకీడవాల్సిందే.

ఎన్ని రోజులనేది ఎవరూ చెప్పలేని పరిస్థితి. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన బాధ్యత కేవలం పోలీసులదే కాదు. ఆ బాధ్యత రాజకీయనేతల పైన కూడా ఉంటుంది. ప్రధానపార్టీల అగ్రనేతల నుంచి స్థానిక నేతల వరకూ తమ అనుచరులను కంట్రోల్ చే?యగలిగితేనే పరిస్థితులు సానుకూలంగా మారతాయి. ప్రజలు సుఖశాంతులతో ఉంటారు. అంతే తప్ప కేవలం పోలీసుల మీద నెపాన్ని నెట్టేసి నేతలు పగలు, ప్రతీకారం అని కూర్చుంటే ఎక్కడైనా సరే రాజేసిన మంటలు ఆరిపోవు. అలాగే అమాయకుల బలవుతూనే ఉంటారు. సామాన్య ప్రజలు ఇక్కట్లు పాలవుతూనే ఉంటారు. అందుకే నేతలు ఇప్పటికైనా మేల్కొని శాంతి జెండా ఎగురవేయాలని అందరూ కోరుతున్నారు.

## సోషల్ మీడియాను షేక్ చేస్తున్న పిన్నెల్లి

**గుంటూరు :** తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వ్యవహారం హాట్ టాపిక్ గా మారుతోంది. ఆయన ఎక్కడున్నారు? ఆయనను ఎందుకు అరెస్టు చేయలేదు? ఆయన తప్పించుకున్నారా? లేకుంటే పోలీసులే తప్పిస్తున్నారా? ఇలా చాలా రకాల ప్రశ్నలు ఎదురవుతున్నాయి. అయితే మాచర్ల రావాలంటే నాకు ఎంతసేపు? రావాలంటే ఇట్టే రాగలను అంటూ పిన్నెల్లి ప్రకటనలు చేస్తున్నారు.పోకిరి సినిమాలో విలన్ మాదిరిగా గంట గంటకు లీకులు వదులుతున్నారు. అయితే ఈ క్రమంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోల్ జరుగుతోంది. ఇంకెన్ని వెబ్ సిరీస్ లు విడుదలవుతాయోనని ఆసక్తికర చర్చ అయితే నడుస్తోంది.పోలింగ్ నాడు మాచర్లలో విధ్వంసకర ఘటనలు జరిగాయి. ఆ తరువాత కూడా కొనసాగాయి. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అల్లర్లపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఏర్పాటయింది. దర్యాప్తులో భాగంగా వారు పోలింగ్ కేంద్రాల్లో సీసీ పుటేజీలను పరిశీలించగా.. ఓ కేంద్రంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జరిపిన విధ్వంసం వెలుగులోకి వచ్చింది. అప్పటినుంచి ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అక్కడి నుంచే డైలాగులు మీద డైలాగులు విసురుతున్నారు. 'నేను నేరుగా చెబుతున్నాను. నాకు మాచర్ల రావాలంటే రెండు గంటల సమయం చాలు అన్నవాడు రెండు కార్లు ఎందుకు మారాడు' అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. 'పులిరా పులిరా పెద్ద పులి రా.. ఈవీఎంలు పగలగొట్టిన పారిపోయరా' అని వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. 'జూన్ 4 వరకు టైం పాస్ ఎలా అవుతుంది అనుకున్నాం.. నీ తస్సాదియా ఏం కథలు మొదలుపెట్టింద్రు పో' అంటూ పిన్నెల్లి ఎపిసోడ్ పై జోకులు వేసుకుంటున్నారు.మీడియాలో అయితే పిన్నెల్లి టార్గెట్ గా చాలా రకాల పోస్టులు దర్శనమిస్తున్నాయి. మాచర్ల అభ్యర్థి పిన్నెల్లి మంచివాడు అని సీఎం జగన్ చెబితే ఏమో అనుకున్నాం..

ఈవీఎంలను ధ్వంసం చేసేటంత మంచివాడు అంటూ నెటిజెన్లు వ్యాఖ్యానిస్తున్నారు.అంతటితో ఆగకుండా బాత్రూములకు కొమోడ్లు తయారుచేసి కంపెనీలో దాక్కుంటావా బుజ్జి అంటూ చాలామంది కామెంట్స్ చేస్తున్నారు. ఏలేవాడు మనవాడైతే ఎన్ని వేషాలైనా వేయవచ్చని ఇంకొందరు, ఇప్పుడే ఇలా ఉంటే ఫలితాలు వచ్చాక ఎన్ని వెబ్ సిరీస్ విడుదలవుతాయో అని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం పిన్నెల్లి వ్యవహారమే సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.

# తడబాటులో వైసీపీ...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో పోలింగ్ ముగిసింది. అగ్రనేతలు రెస్ట్ మోడ్‌లో ఉన్నారు. కానీ రాజకీయాలు మాత్రం హైవోల్టేజ్ లో సాగుతున్నాయి. ముఖ్యంగా మాచర్ల నియోజకవర్గ రాజకీయాలు రోజు రోజుకు కీలక మలుపులు తిరుగుతున్నాయి. ఇవి నియోజకవర్గానికి పరిమితం కావడం లేదు. మొత్తం రాష్ట్ర రాజకీయాల చుట్టూ తిరిగేలా చేస్తున్నాయి. పోలింగ్ రోజున ఓ పోలింగ్ బూత్ లో ఈవీఎంను పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పగులగొట్టిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఆ దృశ్యాల చుట్టూ రాజకీయం ముదిరిపోయింది. అప్పటికే అల్లర్ల అంశంపై సిట్ విచారణ జరగుతూండటం, పిన్నెల్లి సోదరులు అజ్ఞాతంలోకి వెళ్లారన్న ప్రచారం జరగడంతో అసలు రాజకీయం ప్రారంభమయింది. ఈవీఎం పగులగొడుతున్న దృశ్యాలు జాతీయ మీడియాలో సైతం వైరల్ కావడంతో ఈసీ తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాల్సిందేనని నోటీసులు పంపింది. దీంతో పిన్నెల్లిని తప్పనిసరిగా అదుబులోకి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కొద్ది రోజుల నుంచి రెండు, మూడు చానళ్లకు చెందిన మీడియా ప్రతినిధులకు తప్ప ఎవరికీ అందుబాటులో లేరు. మాచర్ల అల్లర్ల విషయంలో ఆయనను అరెస్టు చేయవచ్చన్న అభిప్రాయం బలంగా ఉండటంతో ముందస్తు జాగ్రత్తగా ఆయన హైదరాబాద్ లో ఉంటున్నారు. ఈ కేసుల్లో ఆయనను అరెస్టు చేస్తారని ఎవరూ అనుకోలేదు. కానీ హఠాత్తుగా ఈవీఎంల ధ్వంసం వీడియో వెలుగులోకి రావడం.. అది సంచలనంగా మారడంతో పోలీసులు సైతం తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు. ఉదయమే ఆయనను అరెస్ట్ చేయడానికి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి హైదరాబాద్ కు వెళ్లారు. మామూలుగా అయితే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంట్లోనే సరెండర్ అవ్వాల్సింది. ప్రతి రాజకీయ నాయకుడు చేసే పని అది. పారిపోయే ప్రయత్నం అసలు చేయరు. ఏ ఒక్క రాజకీయ నాయకుడు కూడా పరారీలో ఉన్నారు అని అనిపించుకోవడానికి ఇష్టపడరు. కనీసం అజ్ఞాతం అనే గౌరవ ప్రమాదమైన మాట వరకూ వెళ్తారు. కానీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వ్యవహారం పరారీ వరకూ వెళ్లింది. బుధవారం అంతా పిన్నెల్లి అరెస్టు విషయం థ్రిల్లర్ తరహాలో సాగింది. మొదట పిన్నెల్లి కార్లు పట్టుకున్నారు. తర్వాత ఆయనను చేజింగ్ చేస్తున్నట్లుగా వీడియోలు వైరల్ అయ్?యయి. తర్వాత అరెస్ట్ చేశారని మీడియాకు లీక్ వచ్చింది. చివరికి డీజీపీ హారీష్ కమార్ గుప్తా త్వరలో అరెస్టు చేస్తామని ఈసీకీ నివేదిక పంపారు. ఐదు గంటల కల్లా అరెస్ట్ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించిన సీఈసీకి అరెస్టు చేశామన్న నివేదికను పంపలేకపోయారు. లుకౌట్ నోటీసులు జారీ చేసినందున విదేశాలకు పోయే చాన్స్ లేదు. పిన్నెల్లిపై పది సెక్షన్ల కింద కేసులు పెట్టామని ఆయనకు ఏడేళ్ల జైలు శిక్ష పడుతుందని సీఈవో మీనా చెప్పారు. మొత్తంగా రోజంతా హైడ్రామా నడిచింది. పరారీ అవుతుంటే పట్టుకున్నామని పోలీసులు చెప్పడం ఎవరికైనా ఎబ్బెట్టుగా ఉంటుంది. రాజకీయ నాయకులకు అయితే ఇంకా ఎక్కువ ఎబ్బెట్టుగా ఉంటుంది. అందుకే పోలీసులు తమ దాకా వస్తే ఎప్పుడూ వారిని తప్పిచుకుని పోవాలనిరాజకీయ నేతలు అనుకోరు. అరెస్టు కావడానికే ప్రాధాన్యం ఇస్తారు. తాము తప్పు చేయలేదని న్యాయపోరాటం చేస్తారు. ఇక్కడ పిన్నెల్లి కూడా అదే చేస్తారని అనుకున్నారు.కానీ ఆయన అనూహ్యంగా పరారీ బాట పట్టారు. ఎంతగా అంటే విదేశాలకు వెళ్లిపోతాడని. అంత అవసరం ఏముందో వైసీపీ క్యాడర్ కూడా అర్థం కాదు. ఎన్నికల సమయంలో గొడవల కేసులు కఠినంగా కనిపిస్తాయి కానీ.. అవి సులువుగా తేలిపోతాయి. ఈవీఎం ధ్వంసం కేసులో మ్యాగ్జిమం శిక్ష రెండు నుంచి మూడేళ్ల జైలు శిక్ష. ఏడేళ్ల లోపు జైలు శిక్ష పడే కేసుల విషయంలో అరెస్టులు ఉండవు. స్టేషన్ బెయిల్ ఇస్తారు. కానీ న్యాయపరమైన అంశాల గురించి పూర్తి స్థాయిలో ప్రయత్నాలు చేయకుండా పిన్నెల్లి పరారీ కావడం తీవ్రతను ఆటోమేటిక్ గా పెంచిందని అనుకోవచ్చు. పిన్నెల్లిని సమర్థించడానికి కూడా వైసీపీ నేతలు తంటాలు పడ్డారు. వీడియో బయటకు వచ్చిన తర్వాత రిగ్గింగ్ చేశారని పగుల గొట్టారని ఎక్కువ మంది వాదిస్తూ తెర ముందుకు వచ్చారు. పిన్నెల్లి పారిపోయాడని.. పట్టుకోలేకపోయామని పోలీసులు చెప్పిన తర్వాత గురజాల ఎమ్మెల్యే ప్రెస్ మీట్ పెట్టి పిన్నెల్లికి మద్దతుగా పార్టీ తరపున బలమైన వాదన వినిపించే ప్రయత్నం చేశారు. అది మరీ అరెస్టు చేయాల్సింత కేసు కాదని ఆయన చెప్పుదల్చుకున్నారు.

కానీ చెప్పే విషయంలో తేడా రావడం.. అప్పటికే పిన్నెల్లి పారిపోయారని ఉద్ధృతంగా ప్రచారం జరగడంతో కాసు మహేష్ రెడ్డి వాదన కూడాచాలా మందికి వింతగా అనిపించింది. అలాగే మంత్రి అంబటి రాంబాబు ఆ వీడియో ఫేక్ కావొచ్చునని వాదించి మరింత విమర్శలకు గురయ్యేలా చేశారు. పిన్నెల్లి న్యాయపరమైన అవకాశాలను వెదుక్కుని ఉంటే.. వైసీపీకి ఎదురుదాడి చేయడానికి అవకాశం ఉండేది. కానీ పరారు కావడం వల్ల ఎలాంటి వాదన వినిపించినా ప్రజల్లోకి మాత్రం భిన్నంగా వెళ్తోంది. పార్టీ ముఖ్య నేతలందరూ హాలీడే మూడ్ లో ఉండటంతో పిన్నెల్లి ఇష్యూని సరిగ్గా డీల్ చేయలేకపోయినట్లుగా మారింది వైసీపీ పరిస్థితి. ఇప్పుడు తప్పు దిద్దుకోవాలంటే చాలా కష్టపడాల్సి ఉంటుందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.

## బెజవాడకు రేవ్ పార్టీ లింక్...

**విజయవాడ :** బెంగళూరు రేవ్ పార్టీ సినీ ఇండస్ట్రీనేకాదు.. తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తోంది. తాజాగా విజయవాడలో రేవ్ పార్టీ మూలాలు బయటపడ్డాయి. రేవ్ పార్టీకి ప్రధాన నిందితుడు వాసు అలియాస్ లంకపల్లి వాసు విజయవాడ వాసి. కొత్తపేటలోని ఆంజనేయవాగుకు చందిన వాసు.. హైదరాబాద్, బెంగళూరు నుంచి క్రికెట్ బెట్టింగ్ లు నిర్వహిస్తుంటాడు. విజయవాడలోనూ అతిపెద్ద బుకీల నెట్ వర్క్ ను విస్తరించాడు వాసు. బర్త్ డే సందర్భంగా వాసు స్వయంగా బెంగళూరులోని ఫామ్ హౌస్ పార్టీని ఏర్పాటు చేయగా.. విజయవాడకు చెందిన నలుగురు ప్రధాన బుకీలు మిగిలిన ఏర్పాట్లు చేసినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్ లోనే మకాం వేసిన వాసు.. అక్కడి నుంచే మొత్తం వ్యవహారం నడిపించినట్లుగా తెలుస్తోంది.బెంగళూరు రేవ్ పార్టీ పై పోలీసుల దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురిని అరెస్ట్ చేశారు. పార్టీ నిర్వాహకులు లంక పల్లి వాసు విజయవాడ వాసిగా గుర్తించిన పోలీసులు.. అతనికి చాలా మంది సినీ సెలబ్రిటీలు, రాజకీయ నేతలతో పరిచయం ఉందని గుర్తించారు. ప్రతి సంవత్సరం వాసు పార్టీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. క్రికెట్ బెట్టింగులను సైతం వాసు నిర్వహించేవాడు. ఐపీఎల్ సీజన్ లో కోట్ల రూపాయలు బిజినెస్ జరిగిందని, దీంతో సెలబ్రెటీలతో, రాజకీయ నేతలతో పార్టీకి వాసు ప్లాన్ చేసినట్లు తెలిసింది. గత ఆదివారం బెంగళూరు శివారులోని ఫామ్ హౌస్ లో వాసు రేవ్ పార్టీని ఏర్పాటు చేశాడు. పోలీసులు దాడులు చేసి రేవ్ పార్టీ లో డ్రగ్స్ సీజ్ చేశారు. రేవ్ పార్టీ కి వచ్చిన వారి వద్ద నుండి బ్లెడ్ షాంపుల్స్ తీసుకున్నారు. వాటిని ఈబాఒ కు పంపించారు. డ్రగ్స్ పెడ్లర్స్ తో వాసుకున్న సంబంధాల పై పోలీసులు ఆరా తీస్తున్నారు మరోవైపు సినీనటి హేమ కూడా ఈ రేవ్ పార్టీ లో ఉన్నట్లు పోలీసులు ఇప్పటికే స్పష్టం చేశారు. కానీ, తాను ఆ రేవ్ పార్టీకి వెళ్లలేదంటూ హేమ బుకాయిస్తున్నారు. ఈ మేరకు తాను ఇంట్లోనే ఉన్నట్లు పలు వీడియోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తున్నారు. మరోవైపు బ్లెడ్ శాంపిల్స్ లో డ్రగ్స్ తీసుకున్నట్లు రూఢీ కావడంతో చర్యలు తీసుకొనేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

# పగలు సెగలు

**నెల్లూరు :** నెల్లూరు పొలిటికల్ గ్రౌండ్ లో విమర్శల బౌలింగ్ కొనసాగుతుంది. అధికార, ప్రతిపక్ష నేతలు కౌంటర్లతో బౌర్సర్లు విసురుకుంటున్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత కూడా ఆ దూకుడు కొనాగుతూనే ఉంది. బెంగుళూరు రేవ్ పార్టీతో మంత్రి కాకాణి పేరు ఫోకస్ అయి జిల్లా రాజకీయం మరోసారి వేడెక్కింది. మామూలుగానే మంత్రి కాకాణి, మాజీ మంత్రి సోమిరెడ్డిల మధ్య వ్యవహారం పందెం కోడిపుంజుల్లా ఉంటుంది. ప్రస్తుతం రేవ్ పార్టీకి సంబంధించి ఆ ఇద్దరు నేతల సవాళ్లు, ప్రతి సవాళ్లతో ఇప్పుడా మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. బెంగుళూరులో ఏపీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే స్టిక్కర్‌తో ఉన్న కారు దొరకడం జిల్లాలో దుమారం రేపుతోంది.బెంగుళూరులో జరిగిన రేవ్ పార్టీ ఏపీ రాజకీయాల్లో పెను దుమారం రేపుతుంది. ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో పెద్ద రచ్చకు కారణమైంది. పోలింగ్ పూర్తై నేతలంతా గెలుపోటముల లెక్కలతో సైలెంట్ అయిన తరుణంలో ఎక్కడో కర్ణాటకలో జరిగిన రేవ్ పార్టీతో సంబంధాలు ఉన్నట్లు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి బురద అంటుకోవడం రాజకీయ రగడకు తెరలేపింది. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పదునైన విమర్శలు, ఆరోపణలో కాకాణి గోవర్ధనరెడ్డిని టార్గెట్ చేస్తున్నారు. దీంతో జిల్లా రాజకీయం హాట్ హాట్‌గా తయారైంది.ఎన్నికలయ్యాక బెట్టింగులపై దృష్టి పెట్టిన బెట్టింగ్ రాయుళ్లు కూడా వాటిని పక్కన పెట్టి రేవ్ పార్టీ గురించి అందులో కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రమేయం గురించి మాట్లాడుకుంటున్నారంటే అది ఎంత హాట్ టాపిక్‌గా మారిందో అర్థం చేసుకోవచ్చు. మంత్రి కాకాణి , మాజీ మంత్రి సోమిరెడ్డిల మధ్య మాటల యుద్ధం ఆ రేంజ్‌లో నడుస్తుంది. బెంగళూరు శివారు ప్రాంతంలో జరిగిన రేవ్ పార్టీకి, కాకాణి గోవర్ధన్ రెడ్డికి సంబంధం ఉందని కాకాణి కనుసన్నల్లోనే అది జరిగిందంటున్నారు సోమిరెడ్డి.. రేవ్ పార్టీలో కాకాణి కారు, పాస్ పోర్ట్ దొరికాయని.. అయినా తనకు నకే సంబంధం లేదని కాకాణి అనడం సరికాదని నేరం చేసినవాడు ఒప్పుకుంటాడా? అంటూ ప్రశ్నిస్తున్నారుకేంద్రం జోక్యం చేసుకొని కాకాణిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సోమిరెడ్డి డిమాండ్ చేశారు. కల్తీ మద్యం, నకిలీ డాక్యుమెంట్స్ కేసుల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి సూత్రధారి అని చెప్పుకొచ్చారు. ఇప్పుడు రేవ్ పార్టీతో మరింతగా అవినీతి ఊబిలో కూరుకుపోయిన కాకాణిపై జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత కేంద్ర ప్రభుత్వానికి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు ప్రకటించారు. నేరాలు చేసి ఎప్పుడు అడ్డంగా దొరికిపోయినా.. తాను చేయలేదని బుకాయించడం కాకాణికి మొదటి నుంచి అలవాటేనని ఘాటుగా విమర్శించారు. కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణాలోని 518 మంది ఎమ్మెల్యేలు ఉండగా వారిలో ఎవరి స్టిక్కర్ తోనూ దొరకని కారు ఒక్క కాకాణి గోవర్ధన్ రెడ్డి స్టిక్కర్‌తో ఉన్న కారు మాత్రమే దొరకడాన్ని అందరూ గమనిస్తున్నారన్నారు.టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేసిన ఆరోపణలకు మంత్రి కాకాణి అదే రేంజ్‌లో కౌంటర్ ఇస్తున్నారు ? తనకు సంబంధించిన వాళ్ళు, లేదా పార్టీ నిర్వాహకుడితోనూ తనకు సంబంధం ఉందని నిరూపించగలరా? అని సోమిరెడ్డికి ప్రతి సవాల్ విసిరారు. తన పేరుతో ఉన్న ఎమ్మెల్యే పాస్ జిరాక్స్ కాపీని కారుకు అంటించుకుంటే తన తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రేవ్ పార్టీతో పాటు రేవ్ పార్టీల గురించి సోమిరెడ్డికి బాగా తెలుసునని ఎద్దేవా చేశారు. గతంలో ఎంతో మంది మహిళలను వేధించిన చరిత్ర సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దేనని ఆరోపించారు. సోమిరెడ్డిని ప్రత్యర్థిగా చెప్పుకోవడానికి కూడా సిగ్గుగా ఉందని ఎద్దేవా చేశారు.తన పాస్‌పోర్ట్ కూడా నెల్లూరులోని తన ఇంట్లోనే ఉందని వివరణ ఇచ్చుకున్నారు. తన పాస్‌పోర్ట్ రేవ్ పార్టీలో దొరికినట్లు జరుగుతున్న ప్రచారంపై కర్ణాటక డీజీపీకి ఫిర్యాదు చేయనున్నట్లు కాకాణి వెల్లడించారు. గతంలో ఇలాంటి ఆరోపణలు అనేకం చేసి వాటిపై సీబీఐ విచారణ చేయించినా తనకు క్లీన్ చిట్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆధారాలు చూపకుండా బురద చల్లితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మరోసారి సిబిఐ విచారణకు తాను సిద్ధమని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూడా సిద్ధమా అని సవాల్ విసిరారు.సోమిరెడ్డి, కాకాణిల మధ్య సుదీర్ఘకాలంగా రాజకీయ వైరం కొనసాగుతుంది.. 1994లో సర్వేపల్లి నుంచి తొలి సారి టీడీపీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు సోమిరెడ్డి.. మొదటి టర్మ్‌లోనే చంద్రబాబు కేబినెట్లో బెర్త దక్కించుకున్నారు. తర్వాత 1999లో సర్వేపల్లి నుంచి రెండో సారి గెలిచి మంత్రి అయి జిల్లాలో తన రాజకీయ పునాదులు పటిష్టం చేసుకున్నారు .. 2004 నుంచి సర్వేపల్లిలో సోమిరెడ్డికి ఎదురుగాలి వీస్తూనే వస్తుంది .. రెండు సార్లు కాంగ్రెస్ నుంచి పోటీచేసిన ఆదాల ప్రభాకరరెడ్డి చేతిలో ఓడిపోయారు. తర్వాత 2014, 19 ఎన్నికల్లో వైసీపీ నుంచి బరిలోకి దిగిన కాకాణి గోవర్ధనరెడ్డి ఆయన్ని ఓడించారు.ఈ ఎన్నికల్లో సర్వేపల్లి నుంచి వారిద్దరే తలపడ్డారు. ఆ క్రమంలో వారిద్దరి మధ్య సర్వేపల్లిలో రోజుకో యుద్ధం అన్నట్లు తయారైంది పరిస్థితి.. ప్రస్తుతం రేవ్ పార్టీ ఎపిసోడ్‌తో నెల్లూరు జిల్లా రాజకీయం ఒక్కసారిగా హీట్ ఎక్కింది.

# సిక్కోలులో శిరీషా వర్సెస్ అప్పలరాజు

**శ్రీకాకుళం :** శ్రీకాకుళం జిల్లా లో ఉన్న నియోజకవర్గాల్లో పలాసపైనే అందరి దృష్టి ఉంది. గత ఐదేళ్లుగా ఈ నియోజకవర్గంలో రాజకీయం గరం గరంగానే ఉంది. నిత్యం విమర్శలు ప్రతి విమర్శలతో అక్కడ పొలిటికల్ డైలాగ్ వార్ నిత్యం వార్తల్లో ఉంటూ వచ్చింది. ఓ వైపు మంత్రి సీదిరి అప్పలరాజు మరో వైపు టీడీపీ అభ్యర్ధిని గౌతు శిరీషాకు మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమనే వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో ఈ సారి ఎన్నికలలో గత సారి కంటే పోలింగ్ శాతం పెరగడంతో పలాస ఓటర్లు ఎవరికి పట్టం కట్టారనేది ఆసక్తి రేపుతుంది.పలాస నియోజకవర్గం అంటే గుర్తొచ్చేది సర్ధార్ గౌతు లచ్చన్న ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో సోంపేట..శ్రీకాకుళం సిటీ నియోజకర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. గౌతు లచ్చన్న కుమారుడు గౌతు శివాజీ ఆయన సైతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో శ్రీకాకుళం జిల్లా సోంపేట నియోజకవర్గం నుంచి 4 సార్లు.. పలాస నియోజకవర్గం ఏర్పడిన తరువాత ఒక సారి టీడీపీ నుంచి పోటీచేసి గెలుపొంది మంత్రిగా పనిచేశారు.గతంలో ఎప్పుడూ పలాస నియోజకవర్గంలో రాజకీయ విమర్శలు ఒక స్థాయి దాటలేదు. 2019 తరువాత పలాసలో రాజకీయం పూర్తిగా మారిపోయింది. విమర్శలు .. ప్రతి విమర్శలతో రాజకీయం వేడెక్కింది. 2019 ఎన్నికలో గెలిచి వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విమర్శల దాడి పెరిగింది. సిద్ధాంత పరమైన విమర్శల కంటే..వ్యక్తిగత విమర్శలకు వైసీపీ నాయకులు అధిక ప్రాధాన్యత ఇవ్వడం మొదలు పెట్టారు. అదే ఒరవడిని పలాస నియోజకవర్గ వైసీపీ నాయకుడు సీదిరి అప్పలరాజు వంటపట్టించుకున్నారనే విమర్శ కూడా ఉంది. 2019 ఎన్నికలో మొదటిసారిగా సీదిరి అప్పలరాజు పలాస నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు.టీడీపీ నుంచి పోటీ చేసిన మాజీ మంత్రి గౌతు శివాజీ కుమార్తె గౌతు శిరీషపై సుమారు 15 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అప్పటి నుంచే పలాస లో రాజకీయ వేడి మొదలైంది. మొదటిసారి గెలిచిన సీదిరి అప్పలరాజుకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవి సైతం కట్టబెట్టారు. అసలు గెలిచిన నాటి నుంచే అప్పలరాజు పలాస లో ప్రతీకార రాజకీయాలు మొదలు పెట్టారన్న విమర్శలున్నాయి. పలాస నగరం నడిబొడ్డున ఉన్న స్వాతంత్ర సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం తొలగించడానికి ప్రయత్నించడం వివాదాస్పదంగా మారింది.ప్రభుత్వ స్థలం అక్రమించి గౌతు లచ్చన్న విగ్రహం ఏర్పాటు చేశారన్న నేపంతో అధికారుల సాయంతో అప్పలరాజు గౌతు లచ్చన్న విగ్రహాన్ని తొలగించేగించేందుకు ప్రయత్నించారు.అయితే గౌతు లచ్చన విగ్రహం ఉన్న స్థలం యాజమాని అది తన సొంత స్థలం అని తన వద్ద ఉన్న పత్రాలు చూపించడంతో మునిసిపాలిటీ అధికారులు వెనుదిరిగారు. కేవలం గౌతు శిరీషా పై అక్కసు తోనే సీదిరి అప్పలరాజు సమరయోధుడ్ని అవమానించడానికి తెగించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి.మరో వైపు పలాస శ్రీనగర్ కాలనీలోని కోడేలు చెరువు ప్రాంతాన్ని టీడీపీ నాయకులు ఆక్రమించి ఇళ్ల నిర్మాణాలు చేశారనే నెపంతో శ్రీనగర్ కాలనీ ప్రాంతంలో ఉన్న నిర్మాణాలని మునిసిపాలిటీ అధికారులు తొలగించడానికి ప్రయత్నించంతో అప్పట్లో పెద్ద రచ్చే జరిగింది. నిర్మాణాల కూల్చివేతని నిరసిస్తూ.. లోకేష్ పలాస వస్తుండగా ఆయన్ని అరెస్ట్ చేయడం వివాదాస్పదమైంది. ఆ క్రమంలో మంత్రి అప్పలరాజు గౌతు శిరీషని, టీడీపీ కేడర్ని ఇబ్బంది పెట్టడానికి కంకణం కట్టుకున్నారన్న అభిప్రాయం వ్యక్తమైంది. తాజా ఎన్నికల్లో ఆ ప్రభావం అప్పలరాజుకు వ్యతిరేకంగా రిఫ్లెక్ట్ అయిందన్న వాదన వినిపిస్తుంది.ఇదంతా ఒక ఎత్తయితే.. మంత్రి సిదిరి అప్పలరాజు పలాస లో అనేక ఆక్రమణలకు పాల్పడ్డారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. మంత్రి అయిన తరువాత భూముల ఆక్రమణలతో పాటు సూది కొండ, నెమలి కొండలను కూడా నిబంధనలకి విరుద్ధంగా తవ్వేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. మంత్రి అప్పలరాజుపై గౌతు శిరీష నిత్యం విమర్శలు గుప్పిస్తునే ఉన్నారు. పలాస నియోజకవర్గంలో మంత్రి అప్పలరాజు చేసిన అభివృద్ధి ఏమిలేదని టార్గెట్ చేస్తూ వచ్చారు. మంత్రి భూ ఆక్రమణలు గ్రావెల్ కోసం కొండల అక్రమ తవ్వకాలపై శిరీషా ఆందోళనలు నిర్వహించారు. నామినేషన్ టైంలోనూ ప్రశాంత పలాస కోసం క?షి చేస్తానని ప్రకటించారుఆ క్రమంలో పలాస నియోజకవర్గం లో అటు మంత్రి సీదిరి అప్పలరాజు.. ఇటుగౌతు శిరీషా ల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే వాతావరణం నెలకొంది. గౌతు శిరీషా తనపై చేస్తున్న ఆరోపణలు.. విమర్శలు తట్టుకోలేక మంత్రి అప్పలరాజు ఆమెని వ్యక్తిగతంగా ఇబ్బనీది పెట్టేందుకు.. పలాసలో గౌతు శిరీషా కొత్తగా సొంత ఇంటి నిర్మాణానికి ప్రయత్నిస్తే దానికి కూడా మంత్రి అప్పల రాజు అనేక అడ్డంకులు సృష్టించారు. ఏదేమైనా ప్రశాంతంగా ఉండే పలాసలో ఈ సారి ఎన్నిక ఉత్కంఠభరితంగా మారింది.సిదిరి అప్పల రాజు రాజకీయాలకు రాకముందు కార్డియాలజీ డాక్టర్‌గా మంచి పేరు ఉండేది. ఆర్థికంగా ఇబ్బందిపడే రోగుల ఫీజు మందుల విషయం లో సహాయం చేసేవారనే గుర్తింపు ఉండేది. అలాంటి డాక్టర్ రాజకీయాల్లోకి వచ్చిన తరువాత తనలోని మరోకోణం చూపిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అవినీతి ఆరోపణలకు తోడు తన రాజకీయ ఎదుగుదలకు సహకరించిన దువ్వాడ శ్రీకాంత్, హేమబాబుచౌదరి లను పక్కన పెట్టడం కూడా ఈ సారి ఎన్నికలో అప్పల రాజుకి నెగిటివ్ అవుతుందని రాజకీయ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో అప్పలరాజుకి టికెట్ దక్కేలా చేయడంలో దువ్వాడ శ్రీకాంత్, వివేకానంద విద్యాసంస్థ అధినేత మెట్ట కుమారస్వామి కీరోల్ పోషించారు .. అయితే అప్పల రాజు మంత్రి అయిన తరువాత దువ్వాడ శ్రీకాంత్‌ని పక్కనపెట్టేశారు. స్థానికంగా బలమైన అనుచరవర్గం ఉన్న దువ్వాడ శ్రీకాంత్ పలాసకు చంద్రబాబు వచ్చినప్పుడు అనుచరవర్గంతో పసుపు కండువా కప్పుకున్నారు.దువ్వాడ శ్రీకాంత్ ఎఫెక్ట్‌తో అప్పలరాజుకి పలాసలో పెద్ద దెబ్బే పడుందంటున్నారు .. ఎన్నికల ముందు వరకు అప్పలరాజు విజయావకాశాలపై పాజిటివ్ టాక్ వినిపించింది.. అయితే దువ్వాడ శ్రీకాంత్, హేమబాబుచౌదరిలు టీడీపీలో జాయిన్ అయి గౌతు శిరీషకు మద్దతు ప్రచారం చేయడంతో.. ఇప్పుడు సొంత పార్టీ వారే మంత్రి గెలుపుపై పెదవి విరుస్తున్నారు.. గత ఎన్నికల్లో అప్పలరాజు సుమారు 16 వేల మెజార్టీతో గెలిచారు .. 72.9 శాతం పోలింగ్ జరిగిన2019 ఎన్నికల్లో జనసేన, బీజేపీ ఓట్ల చీలిక అప్పలరాజుకుకి ప్లస్ అయింది. అయితే ఈ సారి కూటమి అభ్యర్థిగా గౌతు శిరీష తిరిగి పోటీ చేయడం కలిసి వస్తుందంటున్నారు

## చెరువులో అక్రమంగా తరలిస్తున్న నల్లమట్టి పట్టుకున్న పోలీసులు..

- కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలో కూరెళ్ల గ్రామంలోని పెద్ద చెరువు లో నల్ల మట్టి పట్టివేత..



**కోహెడ** కూరెళ్ల, మండలం కోహెడ, అతను ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా చెరువులో నుండి నల్ల మట్టిని, జెసిపి తొమ్మిది ట్రాక్టర్లతో తన ఇటుక బట్టీల వద్దకు తరలిస్తున్నాడని, నమ్మదగిన సమాచారం రాగా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది కోహెడ ఎస్ఐ తిరుపతి, సిబ్బందితో వెళ్లి పట్టుకున్నారు. కోహెడ పోలీసులు పూర్తి విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటారు.

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రేషన్ బియ్యం, అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

గ్రామాలలో, పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445. 8712667446. 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## ఎవరెస్ట్‌ను అధిరోహించిన ఇంటర్ విద్యార్థిని

పిన్నవయస్కురాలిగా కామ్యా రికార్డు సృష్టించింది. అలాగే, వరల్డ్ వైడ్‌గా ఈ ఘనత సాధించిన రెండో అతిపిన్న వయస్కురాలిగా నిలిచింది. 'కామ్యా కార్తికేయన్ అసాధారణ ప్రతిభ కనబరిచింది. పదహారేళ్ల కామ్యా భారత నౌకాదళంలో పనిచేసే తన తండ్రి ఎస్. కార్తికేయన్ తో కలిసి మే 20 వ తేదీన 8849 మీటర్ల ఎత్తయిన ఎవరెస్ట్ ను అధిరోహించింది. ఈ విషయాన్ని భారత నౌకాదళానికి చెందిన వెస్టర్న్ నేవల్ కమాండ్ సోషల్‌మీడియాలోని తన ఖాతా ద్వారా తెలియజేశాడు. కామ్యా కార్తికేయన్ ప్రస్తుతం ముంబైలో నివసిస్తోంది. కామ్యా నేవీ చిల్డ్రన్ స్కూల్లో 12వ తరగతి చదువుతోంది. ఈ యువతి రాష్ట్రీయ బాల పురస్కారాన్ని కూడా అందుకుంది. ఫిబ్రవరి 2020 లో ప్రధాని మోదీ తన 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమంలో కామ్యా పేరు ప్రస్తావించడం జరిగింది. అలాగే, జనవరి 2021లో కామ్యాతో ప్రధాని వర్చువల్ గా కూడా మాట్లాడారు.

### అదే తనముందున్న లక్ష్యం

ప్రపంచంలోని ఏడు ఖండాల్లో ఉన్న ఎత్తయిన పర్వత శిఖరాల్లో కామ్యా ఇప్పటికే ఆరింటిని అధిరోహించింది. అంటార్కిటికా ఖండంలోని మౌంట్ విన్సన్ మాస్సిఫ్ పర్వత శిఖరాన్ని ఈ డిసెంబర్‌లో అధిరోహించాలని కామ్యా కార్తికేయన్ భావిస్తోంది. ఇదే ప్రస్తుతం తనముందున్న ఏకైక లక్ష్యం. ఈ శిఖరాన్ని అధిరోహించడంతో కామ్యా 'ఏడు ఖండాల్లో ఏడు శిఖరాలను అధిరోహించిన అతిపిన్న వయస్కురాలిగా నిలుస్తుంది.

## ఫ్లిప్‌కార్ట్‌లో వాటాను కొనుగోలు చేయనున్న గూగుల్

ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు వెల్లడించారు. కేదార్‌నాథ్ హెలిప్యాడ్ నుంచి 100 మీటర్ల దూరంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. పైలట్‌తో పాటు ఆరుగురు ప్రయాణికులు సురక్షితంగానే ఉన్నారు. అయితే...హెలికాప్టర్ గాల్లో చక్కర్లు కొట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవు ప్రస్తుతం నియంత్రణ సంస్థల పరిధిలో ఉందని, వేర్వేరు దశల ఆమోదాలు లభించాల్సి ఉందని పేర్కొంది. కాగా గూగుల్ ఎంత మొత్తంలో పెట్టుబడులకు ప్రతిపాదన చేసింది?, ఫ్లిప్‌కార్ట్ ఎంత మొత్తం నిధులు సమీకరించబోతోందనే విషయాలను వెల్లడించలేదు. కాగా తాజా నిధుల సమీకరణలో భాగంగా గూగుల్‌ను మైనర్ వాటాదారుగా చేర్చుకోబోతున్నట్టుగా ఫ్లిప్‌కార్ట్ వివరణ ఇచ్చింది. గూగుల్ ప్రతిపాదనకు నియంత్రణ సంస్థల ఆమోదం లభించాల్సి ఉందని ఒక ప్రకటనలో తెలిపింది. పెట్టుబడితో పాటు 'క్లౌడ్' సహకారం కూడా అందించేందుకు గూగుల్ సిద్ధంగా ఉందని, ఫ్లిప్‌కార్ట్ వ్యాపార విస్తరణకు ఈ ఒప్పందం ఉపయోగపడనుందని పేర్కొంది. దేశవ్యాప్తంగా వినియోగదారులకు మరిన్ని సేవలు అందించేందుకు తమ డిజిటల్ సదుపాయలను ఆధునికీకరించుకునేందుకు అవకాశం దక్కనుందని ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. కాగా తాజా రౌండ్‌లో ఫ్లిప్‌కార్ట్ సుమారు 350 మిలియన్ డాలర్ల మేర సమీకరించవచ్చుననే వార్తలు వెలువడుతున్నాయి. అయితే గూగుల్ ప్రతిపాదిత పెట్టుబడిపై ఎలాంటి సమాచారం తెలియరాలేదు.

## ఆరుగురు మంత్రులు ఎవరో.?

ఉంటాయన్న సంకేతం ఇచ్చేలా కాంగ్రెస్ అధిష్టానం కొత్తగా పార్టీలో చేరిన వారికి కూడా మంత్రులుగా అవకాశం ఇచ్చింది. ఇందులో మంత్రిగా ఏ మాత్రం అనుభవం లేని రేవంత్ రెడ్డి ఏకంగా సీఎం కాగా, మంత్రులుగా గతంలోనే అనుభవం ఉన్న భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్నారు. ఇక ఒక్క సారి మంత్రిగా పని చేయని సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ లు ఉన్నారు.

### క్యాబినెట్లో ఆ ఆరుగురి ఎంపిక ఎలా జరగవచ్చు..

ప్రస్తుత క్యాబినెట్ లో 12 మంది ఎంపిక చూస్తే పది ఉమ్మడి జిల్లాలలో ఆరు జిల్లాలకు అవకాశం కల్గింది. ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు భట్టి, తుమ్మల, పొంగులేటి క్యాబినెట్ బెర్తు దక్కించుకోగా, మహబూబ్ నగర్ జిల్లా నుండి ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డికి, మంత్రిగా జూపల్లికి అవకాశం కల్పించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి కోమటిరెడ్డి, ఉత్తమ్ లకు అవకాశం దక్కింది. వరంగల్ జిల్లా నుండి సీతక్క, కొండా సురేఖలకు అవకాశం దక్కింది. కరీంనగర్ నుండి పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అవకాశం దక్కింది. మెదక్ జిల్లా నుండి దామోదర రాజనర్సింహకు అవకాశం కల్పించారు. ఇక ఆదిలాబాద్, నిజామాబాద్ ల నుంచి, హైదరాబాద్, రంగారెడ్డిల నుండి క్యాబినెట్ లో స్థానం కల్పించలేదు. ఈ దఫా ఆరుగురు మంత్రులను క్యాబినెట్ లోకి తీసుకునే తరుణంలో ఈ నాలుగు జిల్లాలకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది. ఆదిలాబాద్ జిల్లా నుండి గెలిచిన వారిలో చెన్నూరు నుండి వివేక్, బెల్లంపల్లి నుండి ఆయన సోదరుడు వినోద్, ప్రేమ్ సాగర్ రావు, ఖానాపూర్ నుండి వెడ్మ భోజ్జు గెలిచారు. వీరిలో ఎవరికి అవకాశం దక్కుతుందో వేచి చూడాలి. ఇక నిజామాబాద్ విషయానికి వస్తే మాజీ మంత్రిగా అనుభవం ఉన్న బోధన్ నుండి పి. సుదర్శన్ రెడ్డి, జుక్కల్ నుండి తోట లక్ష్మి కాంతరావు, ఎల్లారెడ్డి నుండి కె. మదన్ మోహన్ రావు, నిజామాబాద్ రూరల్ నుండి భూపతి రెడ్డి గెలిచారు. వీరిలో నిజామాబాద్ నుండి ఎవరికి అవకాశం దక్కుతుందో చూడాలి. ఇక రంగారెడ్డి జిల్లా విషయానికి వస్తే ఇబ్రహీం పట్నం నుండి మల్ రెడ్డి రంగారెడ్డి, పరిగి నుండి టి.రామ్మోహన్ రెడ్డి, వికారాబాద్ నుండి గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు నుండి మనోహర్ రెడ్డి గెలిచారు. వీరిలో గడ్డం ప్రసాద్ కుమార్ కు స్పీకర్ గా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించింది. దీంతో మంత్రివర్గ ఆశావాహుల్లో మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డిలలోఎవరికి అవకాశం దక్కుంతుందో చూడాలి. ఇక హైదరాబాద్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు గెలవకపోవడంతో ఇటీవలి పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ,సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ నుండి పోటీ చేశారు. ఎంపీగా గెలిస్తే ఆయన బీఆర్ఎస్ కు రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఒక వేళ ఓడిపోతే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మళ్లీ కాంగ్రెస్ తరపున ఎన్నిక అవుతారా లేదా మంత్రిగా అవకాశం దక్కించుకున్నాక రాజీనామా చేస్తారా అన్నది వేచి చూడాలి. ఒక వేళ ఎంపీగా ఓడిపోతే మంత్రిగా అవకాశం దక్కించుకుని ఆ తర్వాత రాజీనామా చేసి ఉపఎన్నికకు వెళ్తే దానం సుళువుగా గెలిచే అవకాశాలు ఎక్కువ ఉంటాయన్నది హస్తం నేతల వ్యూహంగా కనిపిస్తోంది. మరో వైపు కంటోన్మెంట్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే అక్కడి నుండి కూడా మంత్రి వర్గంలో చోటుకు పోటీ ఉండవచ్చని చెబుతున్నారు.

### సామాజిక వర్గాల వారీగా చూస్తే...

మంత్రివర్గంలో ఇప్పటి వరకు ఉన్న 12 మంది క్యాబినెట్లో సామాజిక వర్గాలుగా చూస్తే పద్మశాలి నుండి కొండా సురేఖ, గౌడ సామాజిక వర్గం నుండి పొన్నం ప్రభాకర్, బ్రాహ్మణ వర్గం నుండి శ్రీధర్ బాబు, ఎస్సీ సామాజిక వర్గం నుండి భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, రెడ్డి వర్గం నుండి రేవంత్ రెడ్డి, కోమటి రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి వెలమ వర్గం నుండి జూపల్లి కృష్ణారావు, ఎస్టీల నుంచి సీతక్క, కమ్మ సామాజిక వర్గం నుండి తుమ్మల కు స్థానం కల్పించారు. ఓసీల నుండి ఏడుగురు, బీసీల నుండి ఇద్దరు, ఎస్సీల నుండి ఇద్దరు, ఎస్టీ ల నుండి ఒక్కరికి అవకాశం దక్కింది. మిగతా ఆరు బెర్తులకు జిల్లాల వారీగాను, సామాజిక వర్గాల కూర్పు వంటి అంశాలు కీలకం కానున్నాయి. అంతే కాకుండా మైనార్టీలకు చోటు కల్పించాల్సి ఉంది. అంతే కాకుండా.. మిత్ర పక్షమైన సీపీఐని క్యాబినెట్లోకి ఆహ్వానిస్తారా అన్నది తేలాల్సి ఉంది. అంతే కాకుండా కాంగ్రెస్ కు అనుకూలంగా ప్రచారం చేసిన తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం సైతం మంత్రి వర్గంలో చేరేందుకు సంకేతాలు పంపడం విశేషం. ఇలాంట పరిస్థితుల్లో మిగతా ఆరు మంత్రి వర్గ స్థానాల్లో నుండి ఎవరికి అవకాశం దక్కుతుందా అన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ ఎమ్మెల్యేలు , కొత్తగా పార్టీలో చేరిన వారు, తమ సామాజిక వర్గానికి చోటు ఇవ్వాల్సిందే అని కోరుతున్న హస్తం ఎమ్మెల్యేలు తమకు అనుకూలమైన సమీకరణాలతో పార్టీ పెద్దలను ఒప్పించే ప్రయత్నాలు వేగిరం చేస్తున్నారు.పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత ఈ మంత్రివర్గ విస్తరణ ఉండవచ్చన్న భావంతో అటు సీఎం రేవంత్ రెడ్డితో పాటు, కాంగ్రెస్ అగ్ర నేతల ఆశీర్వాదం కోసం తమదైన శైలిలో ప్రయత్నాలు సాగిస్తున్నారు. చివరకు ఆ ఆరుగురు అదృష్టవంతులెవరో పార్లమెంట్ ఎన్నికల ఫలతాల తర్వాతే తేలనున్నట్లు గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి.

## సిగ్గుతో తలవంచుకుంటారా.. సిగ్గులేకుండా.?

నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిపైనా తీవ్ర ఆరోపణలు, సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే పోలింగ్ ముగిసిన తర్వాత గత కొన్నిరోజులుగా సైలెంట్‌గా ఉన్న వైఎస్ షర్మిల సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మళ్లీ వైఎస్ జగన్ మీద విమర్శనాస్త్రాలు సంధించారు. ఏలూరు జిల్లాలో జరిగిన అత్యాచార ఘటనపై స్పందించిన షర్మిల ఈ వార్తను ట్యాగ్ చేస్తూ వైఎస్ జగన్‌పైనా, వైసీపీ పాలనపైనా ఓ రేంజులో విరుచుకుపడ్డారు. "నా అక్కలు, నా చెల్లెమ్మలు, నా తల్లులు, నా అవ్వలు అంటూ జబ్బలు చరిచి, మైకుల ముందు గొంతు చించుకుని మొసలి కన్నీరు, ఫేక్ ప్రేమలు నటించే ముఖ్యమంత్రి గారు, మన రాష్ట్రంలో, మీ పాలనలో మహిళల భద్రతకు, బ్రతుకులకు పట్టిన పీడా, దేశమంతా చెప్పుకుంటోంది. లండన్ వీధుల్లో పోర్లుదండాల మధ్య విహరిస్తున్న మీకు, ఇక్కడి ఆర్తనాదాలు, హాహాకారాలు వినపడవు. రాష్ట్రానికి ఈ అత్యున్నత ర్యాంకులు ఎందులో రావాలో అందులో రావు. మీరు, మీ మహిళా మంత్రులు, నాయకురాళ్లు సిగ్గుతో తలవంచుకుంటారో, సిగ్గులేకుండా మిన్నకుండిపోతారో ప్రజలు గమనిస్తున్నారు" అంటూ వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు. మరోవైపు ఏలూరు జిల్లాలో జరిగిన దారుణ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఓ పదో తరగతి బాలికపై సహ విద్యార్థే అత్యాచారానికి పాల్పడ్డాడు. తరగతి గదిలోనే ఆ విద్యార్థి ఈ దారుణానికి ఒడిగట్టగా అతని స్నేహితులు ఆ దృశ్యాలు ఫోన్‌లో రికార్డు చేశారు. ఆ తర్వాత ఫోన్‌లోని దృశ్యాలను అడ్డుపెట్టుకుని డబ్బుల కోసం బాలిక కుటుంబాన్ని బెదిరించేందుకు ప్రయత్నించారు. అయితే బాధిత కుటుంబం ఫిర్యాదుతో ఈ విషయం పోలీస్ స్టేషన్ చేరగా నిందితుడితో పాటుగా , అతని స్నేహితులను పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించిన వార్త పత్రికలో రాగా ఆ కథనాన్ని ట్యాగ్ చేస్తూ షర్మిల వైఎస్ జగన్ మీద విమర్శలు గుప్పించారు.

## రేవంత్ సర్కారుకు ఈసీ గుడ్‌న్యూస్

ఆదేశించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున పండగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ సీఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ రవిగుప్తా, ప్రత్యేక సీఎస్‌అధర్సిన్హా, ముఖ్యకార్యదర్శులు బి.వెంకటేశం, జితేందర్తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేయాలని కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఈసీ అనుమతి కోసం ఎదురు చూసింది. అయితే ఈసీ అనుమతి ఇవ్వడంతో సీఎం రేవంత్రెడ్డి అనుకున్న ప్రణాళికలను పక్కాగా వర్కవుట్చేయనున్నట్లు తెలుస్తోంది. జూన్2తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతుందని, రాష్ట్ర అధికార గీతంగా జయ జయహే తెలంగాణకు తుది మెరుగులు దిద్దుతున్నారు.ఆవిర్భావ దినోత్సవం రోజున కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ చేతులమీదుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గీతాన్ని విడుదల చేయనుంది. "జయ జయ హే తెలంగాణ" గీతాన్ని ప్రముఖ కవి, గేయ రచయిత అందెశ్రీ రచించారు. ఈ గీతాన్ని ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఆలపించనున్నారు. ఫిబ్రవరి 4న ఈ గీతాన్ని కేబినెట్ అధికారికంగా రాష్ట్ర గీతంగా ఆమోదించింది. కాగా, రాష్ట్ర అవతరణ వేడుకలకు తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కూడా ఆహ్వానించాలని రేవంత్ సర్కారు నిర్ణయించినట్లు తెలుస్తోంది. తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు సోనియాతోపాటు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కూడా ఘనంగా సన్మానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆయనకు ఆహ్వానం పంపనున్నట్టు సమాచారం. మరోవైపు, తెలంగాణ ఉద్యమకారులను సన్మానించనున్నారు. సన్మానం చేయాల్సిన ఉద్యమకారుల జాబితాను ప్రభుత్వం ఇప్పటికే సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

### సమన్వయంతో పని చేయాలి

సభా ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణతో పాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. అలాగే, రోడ్డుకు ఇరువైపులా రంగురంగుల జెండాలను అలంకరించాలని అన్నారు. పండుగ వాతావరణం ప్రతిబింబించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖకు నిర్దేశించారు. వేడుకలు చూసేందుకు వచ్చే ప్రజలు ఎండలకు గురికాకుండా బారికేడింగ్ ఏర్పాటు చేసి షామియానాలు, టెంట్ ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బీ శాఖను ఆదేశించారు. త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని.. వేదిక వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు ఆదేశాలిచ్చారు. వేడుకల నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు.

## బోనస్ బోగస్ చేశారు రైతులను నిలువునా ముంచారు

ప్రజలు మోసపోయారని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నెన్ని హామీలు ఇచ్చారో ఒక్కసారి గుర్తు చేసుకోండని ప్రజలకు సూచించారు. కేసీఆర్ ఉన్నప్పుడు రైతుల పరిస్థితి ఎలా ఉండేదో ఇప్పుడు ఎలా ఉందో బేరీజు వేసుకోవాలన్నారు. పాలిచ్చే బర్రెను కాదని పొడిచే దున్నపోతును తెచ్చుకున్నట్లు అయ్యింది పరిస్థితి కేసీఆర్ లక్ష రుణమాఫీ చేసిన వారికి కూడా రూ. 2 లక్షలు డిసెంబర్ 9 నాడే రుణమాఫీ చేస్తా అన్నాడంటూ గుర్తు చేశారు. చాలా మంది ఆయన మాటలు నమ్మి కొత్తగా లోన్లు కూడా తెచ్చుకున్నారు. మరి దాదాపు ఆరు నెలలు కావస్తోంది. అయినా ఇంత వరకు రుణమాఫీ జరుగలేదని కేటీఆర్ అన్నారు.

### రైతులను మోసగించిన కాంగ్రెస్

రైతుభరోసా పేరుతో రూ. 15 వేలు ఇస్తాం కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు ఆర్థిక సాయం అందిస్తామన్నాని రైతులకు ఆశలు రేపారని కోప్పడ్డారు. వీటన్నింటికీ మించి రైతులకు రూ. 500 బోనస్ ఇస్తా అన్నాడు. దీంతో రైతులు కాంగ్రెస్ కు ఓటేశారు. ఎన్నికలప్పుడు 21 వందల 83 ఎంఎస్పీ కి రూ. 500 బోనస్ అన్నారు. 21 వందల 83 ఎంఎస్పీ దొడ్డు బియ్యానికే ఉంది కదా? అని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మరి ఇప్పుడు మాత్రం సన్న వడ్లు పండిచే వాళ్లకే ఇస్తామని కేబినెట్ సమావేశం పెట్టి చెబుతున్నారు. ఇది మోసం కాదా? బోనస్ బోగస్ చేశారు. రైతుబంధు, కౌలు రైతులకు సాయం ఇలా అన్ని కాంగ్రెస్ పార్టీ రైతులను మోసగించే ప్రయత్నం చేస్తుందని కేటీఆర్ అసహనం వ్యక్తం చేశారు.

### రుణమాఫీ ఊసే లేదు

ఇలాంటి మోసకారి ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేద్దామా?.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే ప్రభుత్వానికి వచ్చే నష్టమేమీ లేదు. కానీ బీఆర్ఎస్ గెలిస్తే వాళ్లు ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారంటూ గల్లా పట్టి అడిగే పరిస్థితి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం కూడా బలంగా ఉంటేనే ప్రభుత్వం ఒళ్లు దగ్గర పెట్టుకొని పనిచేస్తుంది. ఒక్కసారి మోసపోతే మోసం చేసిన వాడి తప్పు. రెండో సారి మోసం చేస్తే మోసపోయిన వాళ్లదే తప్పు. దేవుని మీద ఒట్టు వేసి రేవంత్ రెడ్డి రుణమాఫీ అంటున్నాడు. కానీ రుణమాఫీ అవుతుందా? లేదా? మీరే చూస్తారు. కేసీఆర్ నాట్లు వేసేటప్పుడు రైతుబంధు వేసేవారు. కానీ రేవంత్ రెడ్డికి మాత్రం ఓట్లు వేసే నాడు రైతుబంధు గుర్తొస్తోంది. ఏమైందయ్యా హామీలంటే కేసీఆర్ అన్ని తీసుకుపోయారంటారు. అసలు వాళ్లు ప్రభుత్వంలో ఉన్నారా? ప్రతిపక్షంలో ఉన్నారా? వాళ్లకే తెలియటం లేదంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు.

### గ్యారంటీలకు గ్యారెంటీ లేదు

ఇంకా కేటీఆర్ మాట్లాడుతూ 'సీఎం లంకె బిందెలు అంటాడు. ఎవరన్నా సీఎం లంకెబిందెల కోసం వచ్చినా అంటాడా? ఎవడన్నా సీఎం నా రాష్ట్రం దివాళా తీసింది అప్పులపాలైందని అంటారా? ముఖ్యమంత్రి అయి ఉండి ఎవరైనా రాష్ట్రాన్ని తిట్టుకుంటాడా? అట్లయితే ఎవరైనా పెట్టుబడులు పెడతారా? ఈ ప్రభుత్వాన్ని ఏరికోరి తెచ్చుకుంటే ఎగిరెగిరి తన్నే పరిస్థితి వచ్చింది. ఎన్నికలకు ముందు మహిళలకు రూ. 2500 ఇస్తామన్నారు. ఎవరికైనా వస్తున్నాయా? మరి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు మాత్రం మహాలక్ష్మి ప్రొగ్రాం తెలంగాణలో స్టార్ట్ అయ్యిందని చెబుతున్నారు. ఆరు గ్యారంటీల్లో 5 గ్యారంటీలు అమలైనయ్ అని రేవంత్ రెడ్డి సిగ్గు లేకుండా చెబుతున్నాడు. ఒక్క ఫ్రీ బస్ తప్ప ఇంకో గ్యారంటీయే అమలు చేయలే. ఆరు గ్యారంటీల్లో 13 హామీలు, 407 హామీలు ఉన్నాయి. తులం బంగారం, స్కూటీలు అన్నారు. వచ్చినయా స్కూటీలు, బంగారం. తులం బంగారం కాదు తులం ఇనుము కూడా ఇవ్వడు. ఎన్నికల తర్వాత ఏ హామీని అమలు చేయడు. లక్షా 50 వేల తులాల బంగారం రేవంత్ రెడ్డి బాకీ ఉన్నాడు. మహిళలే ఈ సీఎంకి బుద్ధి చెప్తారు. రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత ఒక్కటి కూడా నోటిఫికేషన్ రాలేదు. గాడిద గుడ్డు తప్ప ఇంకేమీ రాలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన అని చెప్పుకుంటున్నాడు. ఇలాంటి మేజిషియన్ ను ఎక్కడ చూడలె.' అన్నారు

### పదేళ్లలో మూడు మెడికల్ కాలేజీలు

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నెలరోజుల్లో ఒక్క నోటిఫికేషన్ లేదు, రాత పరీక్ష లేదు అయిన సరే 30 వేల ఉద్యోగాలు ఇచ్చాడంట. ఇలాంటి అబద్దపు మాటలను కాంగ్రెస్ అభ్యర్థి ప్రశ్నిస్తాడా ? కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అటు సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టింది. నల్గొండలో ఫ్లోరోసిస్ తో బొక్కలు విరిగి చనిపోతే పరిస్థితి ఉంటే మీ కోసమే కదా కేసీఆర్ మిషన్ భగరీథ తెచ్చిందని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ వచ్చిన తర్వాతనే కదా ఫ్లోరోసిస్ సమస్య తీరింది. ఫ్లోరోసిస్ ను చరిత్ర పుటలోకి పంపించిన ఘనత కేసీఆర్ కదా? ఉమ్మడి నల్గొండ జిల్లాలో 60 ఏళ్లలో ఒక్క మెడికల్ కాలేజ్ లేదు. కానీ కేసీఆ పదేళ్లలోనే మూడు మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారని తెలిపారు. కేసీఆర్ యాదాద్రి లక్ష్మీనరసింహా స్వామి దేవస్థానాన్ని వెయ్యేళ్లు నిలిచిపోయేలా నిర్మించారు. నల్గొండ ను దేశంలోనే అత్యధికంగా పంట పండించే జిల్లాగా చేసింది కేసీఆర్ అంటూ గుర్తు చేశారు.

### ప్రజలకు ఈస్ట్ మన్ కలర్ సినిమా

యాద్రాద్రి లో పవర్ ప్లాంట్ ద్వారా 16 వందల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని చేసేలా చేశాం. మునుగోడు, దేవరకొండలో తాగునీటి కష్టాలు తీర్చింది కూడా కేసీఆర్ గారే. నీళ్లు ఇచ్చింది కేసీఆర్ కాదా ప్రభుత్వ ఉద్యోగులకు దేశంలోనే అత్యధిక జీతాలు ఇచ్చినప్పటికీ మనం చెప్పుకోలేకపోయాం. ఎన్నో పనులు చేసినప్పటికీ తప్పుడు ప్రచారం కారణంగా స్వల్ప తేడాతో ఓడిపోయాం. ఒక వైపు పదేళ్ల నిజమైన పాలన. మరొవైపు 150 రోజుల అబద్దపు, మోసం పాలన. కాంగ్రెస్ పార్టీ చూపించిన ఈస్ట్ మన్ కలర్ సినిమా కారణంగా ప్రజలు వాళ్లను నమ్మారు, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడిస్తే ప్రజలు ఆయనకు మొదటి హెచ్చరిక జారీ చేసినట్లు అవుతుంది. అప్పుడే ఆయన చెప్పిన అన్ని హామీలను అమలు చేసే పరిస్థితి ఉంటదన్నారు కేటీఆర్.

### ఆయనపై 56 క్రిమినల్ కేసులు

ఎంతో కష్టపడి బిట్స్ పిలానీలో సీటు తెచ్చుకొని గోల్డ్ మెడల్ సాధించిన బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరాడు. మరి కాంగ్రెస్ వాళ్ల అభ్యర్థి ఎవరు? ముఖ్యమంత్రి, మంత్రులు కలిసి మేధోమదనం చేసి ఆ అభ్యర్థిని ఎన్నుకున్నారన్నారు.

ఆయన మీద 56 క్రిమినల్ కేసులు ఉన్నాయి. 74 రోజులు చంచల్ గూడ జైల్లో ఉన్న అనుభవం ఉందన్నారు. ఆయనేమీ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లలేదు. లంగ పనులు చేసి జైలుకు పోయిండు. అమ్మాయిల ఫోటోలు మార్ఫింగ్ చేసినందుకు కొన్ని కేసులు, బెదిరించి ఒక కుటుంబాన్ని వేధించినందుకు మరో కేసు ఆయన పై ఉన్నాయన్నారు. ఇటు వైపు గోల్డ్ మెడలిస్ట్. అటు పచ్చి బ్లాక్ మెయిలర్. శాసన మండలిలో సామాన్యుడైన రాకేష్ రెడ్డి ఉండాల్నా, రేవంత్ రెడ్డి అండతో బ్లాక్ మెయిల్ చేసి కోట్లు సంపాదించిన వ్యక్తి ఉండాల్నా? ఓటర్లే ఆలోచించాలన్నారు కేటీఆర్.

## వాళ్లకు ఐఏఎస్ ఇవ్వొద్దు

ఐదుగురు కడప జిల్లాకు చెందిన ఒకే సామాజికవర్గం వారన్న ఆరోపణలు ఉద్యోగవర్గాల్లో వచ్చాయి. సరైన సమాచారం ఉన్నా తమ దరఖాస్తులు తీసుకోలేదని చాలా మంది అధికారులు అసంతృప్తితో ఉన్నట్లుగా చెబుతున్నారు.ఈ పోస్టులకు కౌంటింగ్ పూర్తయ్యేలోపు ఇంటర్వ్యూలు నిర్వహించాలని సీఎస్ జవహర్ రెడ్డి.. యూపీఎస్సీని కోరినట్లుగా తెలుస్తోంది. ఇవన్నీ టీడీపీ అధినేత చంద్రబాబు దృష్టికి వెళ్లడంతో ఆయన ప్రక్రియను నిలిపివేయాలని కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ఇంటర్వ్యూలు నిర్వహించాలని కోరుతున్నారు. గత నవంబర్‌లోనూ ప్రభుత్వం ఇద్దరు అధికారులకు కన్‌ఫర్డ్ ఐఏఎస్ హెూదా ఇప్పించింది. డాక్టర్ నీలకంఠా రెడ్డి, బొమ్మినేని అనిల్ కుమార్ రెడ్డిలు ఇద్దరికి ఐఏఎస్ లుగా ప్రమోషన్ ఇస్తూ డీవోపీటీ గత నవంబర్‌లో ఉత్తర్వులు జారి చేసింది. ప్రతి గ్రూప్ వన్ ఆఫీసర్ కు కన్ ఫర్డ్ ఐఏఎస్ గా గుర్తింపు పొందాలని ఆశ ఉంటుంది. అందు కోసం కష్టపడతారు. అయితే అతి కొద్ది మందికే అవకాశం లభిస్తుంది. కన్ ఫర్డ్ ఐఏఎస్‌లు కూడా కలెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించడానికి అవకాశం ఉంటుంది. అందుకే ఈ పోస్టుల కోసం గ్రూప్ వన్ స్థాయి అధికారులు పోటీ పడుతూంటారు.

## ఆరవ దశ పోలింగ్‌కు సర్వం సిద్ధం

ఉత్తరప్రదేశ్ 14, పశ్చిమ బెంగాల్ 8, ఢిల్లీ 7, ఒడిశా 6, బీహార్ 8 సీట్లు, హర్యానా 10 సీట్లు, జమ్మూ కశ్మీర్ 1, జార?ండ్ 4 సీట్లకుగానూ ఏకంగా 889 మంది అభ్యర్థుల బరిలో ఉన్నారు. గత నెలలో ఎన్నికల సంఘం జమ్ముకశ్మీర్‌లోని అనంతనాగ్–రాజౌరీ లోక్‌సభ స్థానానికి పోలింగ్ తేదీని లాజిస్టికల్, కమ్యూనికేషన్ అండ్ కనెక్టివిటీకి సంబంధించి అడ్డంకుల కారణంగా మే 7 నుండి మే 25 కు మార్చింది. ఇక నేడు జరగనున్న ఎన్నికలకు ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. నేడు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.

### ఇక దేశవ్యాప్తంగా పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలు చూస్తే..

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని సుల్తాన్‌పూర్, ప్రతాప్‌గఢ్, ఫుల్పూర్, అలహాబాద్, అంబేద్కర్ నగర్, శ్రావస్తి, డోమ్రియాగంజ్, బస్తీ, సంత్ కబీర్ నగర్, లాల్‌గంజ్, అజంగఢ్, జౌన్‌పూర్, మచ్లిషహర్, భదోహిపశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని తమ్లుక్, కంఠి, ఘటల్, ఝర్‌గ్రామ్, మేదినీపూర్, పురూలియా, బంకురా, బిష్ణుపూర్ హర్యానా రాష్ట్రంలోని అంబాలా, కురుక్షేత్ర, సిర్సా, హిసార్, కర్నాల్, సోనిపట్, రోహ్తక్, భివానీ–మహేంద్రగఢ్, గుర్గావ్, ఫరీదాబాద్ జార్ఖండ్ రాష్ట్రంలోని గిరిడి, ధన్‌బాద్, రాంచీ, జంషెడ్‌పూర్‌బీహార్ రాష్ట్రంలోని వాల్మీకి నగర్, పశ్చిమ్ చంపారన్, పూర్వి చంపారన్, షెయోహర్, వైశాలి, గోపాల్‌గంజ్ , శివన్, మహారాజ్‌గంజ్ ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్, పూరి, ధెంకనల్, కియోంజర్ , కటక్, సంబల్పూర్ జమ్మూ కశ్మీర్ (కేంద్రపాలిత ప్రాంతం) లో అనంతనాగ్–రాజౌరి

## పోలింగ్ వివరాలు వెల్లడించక్కర్లేదన్న సుప్రీంకోరు

అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పోలింగ్ పూర్తయిన 48 గంటల్లోగా ఈసీ ఫామ్ 17సీ డేటాను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఏడీఆర్ కోరింది. అయితే దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ వినతిని తోసిపుచ్చింది. ఆ మేరకు ఈసీకి ఆదేశాలు ఇవ్వలేమని చెప్పేసింది. ప్రస్తుతానికి ఐదు దశల పోలింగ్ మాత్రమే జరిగిందని, మరో రెండు దశల పోలింగ్ జరగాల్సిన నేపథ్యంలో పోలింగ్ పూర్తి వివరాలు బయటపెట్టమని కోరలేమని తెలిపింది. ఏడీఆర్ పిటిషన్ పై ఈసీకి తొలుత సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. దీంతో స్పందించిన ఈసీ.. దశల వారీగా జరుగుతున్న పోలింగ్ మధ్యలో బూత్ ల వారీగా వివరాలు అందిస్తే ఓటర్లలో గందరగోళానికి దారి తీస్తుందని వాదించింది. కాబట్టి పూర్తిగా ఎన్నికలు ముగిశాక మాత్రమే ఈ డేటా ఇస్తామని తెలిపింది. ఈ వాదనకు అంగీకరించిన సుప్రీంకోర్టు వేసవి సెలవుల వెకేషన్ బెంచ్ ఏడీఆర్ పిటిషన్ ను తోసిపుచ్చింది. మరోవైపు ఈసీ అఫిడవిట్ పై సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షుడైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఇప్పటికే ఎన్నికల సంఘాన్ని ఎలా నమ్మాలని ప్రశ్నించారు.

## హైదరాబాద్‌కు మరో అరుదైన ఘనత

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మరో అరుదైన ఘనత సాధించింది. ఐటీ, ఫార్మా పరిశ్రమలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన హైదరాబాద్ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా దూసుకుపోతోంది. ఈ క్రమంలోనే "ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ గ్లోబల్ సిటీస్ ఇండెక్స్ 2024" పేరుతో విడుదల చేసిన నివేదికలో ప్రపంచస్థాయి నగరాల లిస్టులో హైదరాబాద్ చోటు సంపాదించుకుంది. ప్రపంచవ్యాప్తంగా 564వ స్థానంలో హైదరాబాద్ ఉండటం గమనార్హం. గ్లోబల్ సిటీస్ ఇండెక్స్ ప్రకారం ప్రపంచంలోని అగ్రనగరాల జాబితాలో ఢిల్లీ గ్లోబల్ ర్యాంక్ 350 సాధించగా ఇండియాలో మొదటి స్థానంలో ఉందటం విశేషం. అయితే ప్రపంచవ్యాప్తంగా ఈ జాబితాలో న్యూయార్క్ సిటీ ఫస్ట్ ప్లేస్ ఆక్రమించుకుంది. స్వతంత్ర ఆర్థిక సలహా సంస్థ ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ ఇచ్చిన ర్యాంకింగ్స్‌లో ఇండియాలోని టాప్–10 నగరాల జాబితాలో హైదరాబాద్ 9వ స్థానంలో నిలిచింది. ఎకనామిక్స్, హ్యూమన్ క్యాపిటల్, జీవన నాణ్యత, పర్యావరణం అనే 4 అంశాల ఆధారంగా ఈ ర్యాంకింగ్స్ రూపొందించారు. అయితే ఈ నాలుగు ఇండెక్సుల్లో ఎకనామిక్స్‌లో హైదరాబాద్ సిటీ అత్యుత్తమ పనితీరు కనబరించింది. ఎకనామిక్స్ ఆధారంగా ప్రపంచంలో 253 స్థానాన్ని, హ్యూమన్ క్యాపిటల్ ఇండెక్స్‌లో 524 స్థానాన్ని, పర్యావరణంలో 674, జీవన నాణ్యతలో 882 స్థానాల్లో హైదరాబాద్ నిలిచింది.

### ఇండియాలోని టాప్ 10 సిటీల్ లిస్ట్, వాటి ప్రపంచ ర్యాకింగ్స్

1. ఢిల్లీ: 350 2. బెంగళూరు: 411 3. ముంబై: 427 4. చెన్నై: 472 5. కొచ్చి: 521 6. కోల్‌కతా: 528 7. పూణే: 534 8. త్రిసూర్: 550 9. హైదరాబాద్: 564 10. కోజికోడ్: 580

## కొనసాగుతున్న సస్పెన్స్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో సంచలనం సృష్టిస్తోన్న ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కేసులో అరెస్టయి జ్యుడీషల్ ఖైదీగా తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ మీద సస్పెన్స్ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే బెయిల్ పిటిషన్‌ను రౌస్ ఎవెన్యూ కోర్టు తిరస్కరించగా ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కాగా కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు ఈరోజు విచారణ చేట్టింది. ఈ కేసుకు సంబంధించి కౌంటర్ దాఖలు చేసిన ఈడీ తమ వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ధర్మాసనానికి తెలిపింది. అయితే సీబీఐ మాత్రం కౌంటర్ దాఖలుకు గడువు కోరింది. బెయిల్‌పై మే 27న కౌంటర్ దాఖలు చేస్తామని, జూన్ 7న ఛార్జ్ షీట్ దాఖలు చేస్తామని సీబీఐ కోర్టుకు తెలిపింది. దీంతో బెయిల్ పిటిషన్ విచారణను మే 27కు వాయిదా వేసింది హైకోర్టు. ఇదిలా ఉంటే ఈ కేసులో కవిత పాత్ర గురించి దర్యాప్తు సంస్థ మోపిన అభియోగాలపై కవిత తరపు న్యాయవాది కోర్టుకు వివరణ ఇచ్చారు. కాగా ఆదివారం (మే 26 తేదీ) సాయంత్రంలోపు కౌంటర్ కాపీని కవిత న్యాయవాదికి మెయిల్ ద్వారా ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. సోమవారం ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ కవిత తరపు వాదనలు పూర్తి చేయాలని హైకోర్టు సూచించింది. మంగళవారం ఈడీ, సీబీఐ వాదనలు వింటామని న్యాయమూర్తి తెలిపారు. ఇప్పటికే ఈ ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత పాత్రపై ఈడీ ఛార్జ్ షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కాగా ఇప్పుడు సీబీఐ కూడా కవితపై ఛార్జ్ షీట్ దాఖలు చేసేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో కవితకు బెయిల్ దొరుకుతుందా లేదా అన్నది ఉత్కంఠగా మారింది. అందులోనూ ఈ నెల 27, 28 తేదీల్లో ఏం జరగనుందని బీఆర్ఎస్ కార్యకర్తలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

## పాక్ బలమేంటో నేనే వెళ్లి చూసొచ్చా

ఈ క్రమంలోనే మణిశంకర్ అయ్యర్ చేసిన వ్యాఖ్యలపై తాజాగా ఓ నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ మరోసారి స్పందించారు. తాను 2015 లో లాహోర్‌కు వెళ్లిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. తాను వ్యక్తిగతంగా పాకిస్థాన్‌కు వెళ్లి ఆ దేశం ఎంత శక్తివంతమైందో పరిశీలించానని పేర్కొన్నారు. తాను లాహోర్‌లో పర్యటించినప్పుడు వీసా లేకుండా తమ దేశానికి ఎలా వచ్చారంటూ ఒక జర్నలిస్ట్ ఆశ్చర్యం వ్యక్తం చేశారని గుర్తి చేసిన ప్రధాని ఆ జర్నలిస్ట్‌కు ఇచ్చిన సమాధానం వెల్లడించారు. ఒకానొక సమయంలో పాకిస్థాన్ కూడా మా భారత్‌లో భాగమే కదా అని తాను వారికి చెప్పినట్లు పేర్కొన్నారు. ఇక ఇటీవలి కాలంలో పాక్ ప్రభుత్వం తీవ్ర ఆందోళనలో పడిందని అయితే దానికి తాను కూడా ఓ మూలకారణమని తనకు తెలుసని చెప్పారు.పాక్ మనకు దాయాది దేశం కాబట్టి ఆందోళన చేయడంలో అర్థం ఉంది కానీ భారత్‌లో కొంతమంది వ్యక్తులు ఆ దేశంపై సానుభూతి చూపిస్తున్నారని కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి తీవ్ర విమర్శలు గుప్పించారు. ముంబై పేలుళ్లకు పాల్పడిన కసబ్ మనవాడే అంటూ మరో నేత అన్నారని ఇలాంటి వ్యాఖ్యలు విన్నప్పుడు సిగ్గుతో తల కొట్టేసినట్లు అవుతుందని కాంగ్రెస్ పార్టీపై నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం పంజాబ్‌లోని పటియాలాలో నిర్వహించిన ఎన్నికల సభలో మాట్లాడిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్తార్‌పుర్ సాహిబ్ గురుద్వారాపై కీలక వ్యాఖ్యలు చేశారు. 1971 లో భారత్ – పాక్ మధ్య జరిగిన యుద్ధంలో 90 వేల మంది పాకిస్థాన్ సైనికులు భారత్‌కు లొంగిపోయారని ఒకవేళ ఆ సమయంలో తాను అధికారంలో ఉంటే ఆ సైనికులను విడుదల చేసే ముందు పాక్ నుంచి కర్తార్‌పుర్ సాహిబ్‌ను వెనక్కి తీసుకునేవాడినని మోదీ స్పష్టం చేశారు. 2015 డిసెంబరు 25 వ తేదీన అఫ్ఘనిస్థాన్ పర్యటనకు వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తిరిగి భారత్‌కు వస్తుండగా పాకిస్థాన్‌లోని లాహోర్‌లో ఆకస్మికంగా దిగారు. అయితే అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ బర్త్ డే కావడంతో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. 2004 తర్వాత ఓ భారత ప్రధాని పాక్‌లో అడుగుపెట్టడం అదే తొలిసారి కావడం గమనార్హం.

# బుజ్జితో ప్రయాణం ఎంతో ఆసక్తికరం

## - అమితాబ్, కమల్ సర్‌లతో నటించడం అదృష్టం

బుజ్జితో కలిసి భైరవ చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరం. ఈ పాత్రలతో మూడేళ్ల ప్రయాణం చేశా' అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'కల్కి 2898 ఎ.డి'. దీపికా పదుకొణె కథానాయిక. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దిశా పటానీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మించారు. జూన్ 27న సినిమాని విడుదల చేస్తున్నారు. పురాణాలతో ముడిపడిన సైన్స్ ఫిక్షన్ చిత్రమిది. ఇందులో భైరవ అనే పాత్రలో కనిపిస్తారు ప్రభాస్. బుజ్జి అనే పేరుతో కూడిన వాహనం కూడా కథలో కీలకం. బుజ్జి, భైరవ పాత్రల్ని పరిచయం చేస్తూ బుధవారం రాత్రి రామోజీ ఫిల్మ్‌సిటీలో ఓ వేడుకని నిర్వహించారు. బుజ్జి వాహనాన్ని నడుపుకుంటూ వేదిక మధ్యలోకి వచ్చి అభిమానుల్ని అలరించారు ప్రభాస్. ఇదే వేడుకలో 'బుజ్జి - భైరవ' టీజర్‌నీ ప్రదర్శించారు. 'ఇంక తిరిగి వెళ్లేదే లేదు...' అంటూ ప్రభాస్ చేసిన సందడి టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. అనంతరం వేడుకలో ప్రభాస్ మాట్లాడుతూ 'అమితాబ్... కమల్ హాసన్ నటనని చూసి భారతదేశం స్ఫూర్తి పొందింది. అలాంటి గొప్ప నటులతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. అమితాబ్ బచ్చన్‌లాంటి నటుడు మన దేశంలో ఉన్నందుకు గర్వపడుతున్నా. ఆయన స్ఫూర్తితోనే వచ్చాం మేమంతా. నా చిన్నప్పుడు కమల్‌హాసన్ సర్ నటించిన 'సాగరసంగమం' చూసి అలాంటి దుస్తులు కావాలని మా అమ్మని అడిగి తెప్పించుకున్నా. ఇందులో ఉన్న మరో అందమైన స్టార్ దీపికా పదుకొణె. ఆమెతో కలిసి పనిచేయడం మంచి అనుభవం. దిశా పటానీని హాట్ స్టార్ అంటుంటారు మా నిర్మాత స్వప్నదత్. నిర్మాత అశ్వనీదత్ ఈ వయసులోనూ శ్రమించే విధానం చూసి ఎంతో నేర్చుకోవాలనిపిస్తుంది. ఇంత ఖరీదైన సినిమా తీస్తూ కూడా, ఇంకా ఏం చేద్దాం అని అడుగుతుంటారు. ఇంత భారీ సినిమాలు తీస్తూ, ఇన్నేళ్లు పరిశ్రమలో ఉన్నది ఆయనొక్కరేనేమో. తన రెండో సినిమానే ఎన్టీఆర్‌తో చేశారంటే ఆయన స్థాయి ఏమిటో అర్థమవుతుంది. అంతే ధైర్యం, తపనతో పనిచేస్తుంటారు ఆయన కుమార్తెలు స్వప్న, ప్రియాంక. వాళ్లకీ, బుజ్జిని పరిచయం చేస్తున్న దర్శకుడు నాగ్ అశ్విన్‌కి కృతజ్ఞతలు. ఈ సినిమా కోసం నేనూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా అన్నారు. దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ 'పేరు చిన్నదే కానీ, సినిమాలో బుజ్జి మామూలుగా ఉండదు. సినిమా తీయడమే కష్టం, ఈ సినిమా కోసం ఇంజినీరింగ్ కూడా చేయాల్సి వచ్చింది. భవిష్యత్తు కారు నేపథ్యంలో సినిమా అన్నప్పుడు డిజైన్ గురించి తర్జన భర్జన పడ్డాం. మహీంద్ర గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాకు ట్వీట్ చేశాక, ఆయన తన బృందాన్ని మాకు పరిచయం చేశారు. వాళ్లంతా చాలా సహకారం అందించారన్నారు. నిర్మాత సి.అశ్వనీదత్ మాట్లాడుతూ 'ఇది విడుదల తర్వాత చాలా పెద్ద సినిమా అవుతుంది అన్నారు.



# రోహిత్ శెట్టి..సింగం అగెయిన్



రోహిత్ శెట్టి కాప్ యూనివర్స్ సినిమాలకు బాక్సాఫీస్ వద్ద సూపర్ క్రేజ్ ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇదే ఫ్రాంచైజీలో వస్తున్న తాజా చిత్రం సింగం అగెయిన్. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం కశ్మీర్‌లో కొనసాగుతోంది. ఇప్పటికే షూటింగ్ సందర్భంగా కశ్మీర్‌లో సహస్ర సీమా బల్ జవాన్లతో అజయ్ దేవ్‌గన్, రోహిత్ శెట్టి టీం దిగిన ఫొటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.తాజాగా సింగం మరోసారి ఆన్‌డ్యూటీలో అంటూ.. అజయ్ దేవ్‌గన్ షూటింగ్ లొకేషన్‌లో దిగిన స్టిల్ ఒకటి నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. బాజీరావు సింహం.. ఎస్ఎస్‌పీ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ జమ్మూ / కశ్మీర్ పోలీస్..జీతిని త్వరలో వస్తుందని రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ట్వీట్ చేసింది. సింగం అగెయిన్ మరో బ్లాక్ బస్టర్‌గా రికార్డులు క్రియేట్ చేయడం పక్కా అని అజయ్ దేవ్‌గన్ తాజా లుక్ చెప్పకనే చెబుతోంది.

సింగం ఫ్రాంఛైజీలో వస్తున్న మూడో పార్టు ఇది.ఈ మూవీలో రన్‌వీర్ సింగ్, అర్జున్ కపూర్, టైగర్ ష్రాఫ్, కరీనాకపూర్, దీపికాపదుకొనే, అజయ దేవ్‌గన్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. దీపికాపదుకొనే పోలీసాఫీసర్ గెటప్‌లో యాక్షన్ మూడ్‌లోకి వెళ్లిన స్టిల్ ఒకటి ఇప్పటికే సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. రోహిత్ శెట్టి ఇండియన్ పోలీస్ ఫోర్స్ ప్రాజెక్ట్‌తో డిజిటల్ వరల్డ్‌లోకి కూడా అడుగుపెట్టాడు. సిద్దార్థ్ మల్హోత్రా, శిల్పాశెట్టి, వివేక్ ఒబెరాయ్ కీలక పాత్రల్లో నటించిన ఈ సిరీస్ జనవరి 19న ప్రైమ్ వీడియోలో రిలీజైంది.

# 31న వస్తున్న గంగం గణెళిశా !




యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'గం..గం..గణెళిశా' . ఫన్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లు విడుదల చేయగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం మే 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మూవీ సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డ్ సభ్యులు ఈ సినిమాకు యూ/ఎ సర్టిఫికెట్‌ను అందించారు. ఓవైపు కామెడీతో పాటు రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రగతి శ్రీవాస్తవ, ఎన్ సారిక ఈ చిత్రంలో కథానాయికలుగా నటిస్తుండగా.. ఇమ్మాన్యుయేల్, వెన్నెల కిషోర్, రాజ్ అర్జున్, సత్యం రాజేష్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# బేబీజాన్‌లో కేక పుట్టించిన కీర్తి సురేశ్

మహానటి సినిమాతో తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కీర్తిసురేశ్. ఈ సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న కీర్తిసురేశ్ బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న బేబీజాన్‌లో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందని తెలిసిందే. కాగా ఈ మూవీలో కీర్తిసురేశ్ బోల్డ్ లిప్‌లాక్ సీన్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న వార్త ఒకటి బీటౌన్‌గా హాట్ టాపిక్‌గా మారింది. బేబీ జాన్‌లో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని కోలీవుడ్ డైరెక్ట్ కాలీస్ డైరెక్ట్ చేస్తుండగా.. జవాన్ డైరెక్టర్ అట్లీ నిర్మిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ నుంచి ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తోంది.ఈ చిత్రాన్ని మే 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బేబీజాన్ కీర్తిసురేశ్ బాలీవుడ్ డెబ్యూ సినిమా కావడం విశేషం. ఈ భామ ప్రస్తుతం తమిళంలో నాలుగు సినిమాల్లో నటిస్తోంది.



# చిరు విశ్వంభరలోకి ఆషికా రంగనాథ్



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం విశ్వంభర సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో త్రిష ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా మరో భామ విశ్వంభర టీంతో జాయిన్ అయింది. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర టీంతో ఆషికా రంగనాథ్ ప్రయాణం మొదలుపెట్టబోతుంది. బ్లాక్ బస్టర్ ఎక్స్‌పీరియన్స్ కోసం సిద్దంగా ఉండండి.. అంటూ ఆషికా రంగనాథ్‌కు స్వాగతం పలుకుతూ షేర్ చేసిన లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఈ ఏడాది నా సామి రంగ చిత్రంలో నాగార్జునకు జోడీగా మెరిసింది ఆషికా రంగనాథ్. మరి ఈ భామ విశ్వంభరలో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. తాజా అప్‌డేట్‌తో మెగాస్టార్ జెట్ స్పీడులో సినిమా పూర్తి చేసేలా ఉన్నాడని ఫుల్ ఖుషీ అవుతున్నారు చిరంజీవి అభిమానులు, మూవీ లవర్స్. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. సినిమాపై క్యూరియాసిటీతోపాటు అంచనాలు అమాంతం పెంచేస్తుంది. ఈ మూవీని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్.

# కృతిసనన్ పదేళ్ల సినీ ప్రయాణం



బాలీవుడ్‌లో తన తొలి సినిమా విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా నటి కృతి సనన్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ చిత్రంతో 'హీరో పంటీ'తో కృతీ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత బీటౌన్‌లో వరుస సినిమాలు చేస్తున్నారు

. తన పదేళ్ల కెరీర్‌ను గుర్తు చేసుకుంటూ పోస్ట్ పెట్టారు. హిందీ పరిశ్రమకు వచ్చి 10 ఏళ్లు గడిచాయంటే నమ్మలేకపోతున్నా. నిన్ననే మొదటిసారి సెట్‌లోకి అడుగుపెట్టానేమో అనిపిస్తుంది. ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను.

మంచి స్నేహితులను, మరిచిపోలేని జ్ఞాపకాలు సొంతం చేసుకున్నా. నా ప్రయాణంలో భాగమై నన్ను ఆదరించిన అందరికీ, నన్ను నమ్మి ప్రోత్సహించిన దర్శకనిర్మాతలకు ఫ్యాన్స్ కు కృతజ్ఞతలు.

పెద్ద కలలు కనాలి. వాటిని నిజం చేసుకునేందుకు కృషి చేయాలి. నేనూ అదే చేశాను. నా ప్రయాణంలో మరెన్నో అద్భుతాలు చూడాలనుకుంటున్నా అని రాశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పాత్రల గురించి కృతి మాట్లాడుతూ సవాల్‌తో కూడిన పాత్రలంటే తనకు ఇష్టమని అన్నారు.

రోజూ కొత్తగా ప్రయత్నించే అవకాశమున్న ఇండస్ట్రీలో ఉన్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని.. ఇక్కడికి రావాలి, కలలు కనేవారికి స్ఫూర్తిగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం కృతి 'దో పత్తీ'తో బిజీగా ఉన్నారు. 'బ్లూ బటర్ ఫ్లై ఫిలిమ్స్' పతాకంపై ఆమె నిర్మించనున్న తొలి చిత్రమిది.

# కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇండియాకు అవార్డు

77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇండియాకు అవార్డు దక్కింది. మైసూరుకు చెందిన ఫిల్మ్‌మేకర్ చిదానంద ఎస్ నాయక్‌ను అవార్డు వరించింది. సన్‌ఫ్లవర్స్ వర్ ద ఫస్ట్ వన్స్ టు నో అనే ఫిల్మ్‌కు లా సినెఫ్ అవార్డు దక్కింది. పూణెలోని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాలో టెవివిజన్ వింగ్‌లో ఆయన ఏడాది కోర్సు చేశారు. దానిలో భాగంగా తీసిన సన్‌ఫ్లవర్స్ చిత్రానికి ఆ అవార్డు దక్కింది. కన్నడ జానపదులకు చెందిన ఓ మహిళ జీవితకథ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. లా సినెఫ్ మూడవ బహుమతి కూడా భారతీయులకే దక్కింది. బన్నీవుడ్ అనే యానిమేషన్ చిత్రం తీసిన భారతీయ సంతతి మహిళ మాన్సీ మహేశ్వరిని అవార్డు వరించింది. మీరట్‌లో మహేశ్వరి జన్మించారు.

ఎన్ఐఎఫ్‌టీ ఢిల్లీలో ఆమె విద్యాభ్యాసం చేశారు. యూకేలోని నేషనల్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ స్కూల్లో కూడా ఆమె చదివారు. లా సినెఫ్ అవార్డుల్లో రెండో ప్రైజ్‌ను కొలంబియా యూనివర్సిటీ డైరెక్టర్ ఆస్యా సెగలోవిచ్‌కు దక్కింది.ఫస్ట్ ప్రైజ్ గెలిచిన వారికి 15000 యూరోలు గ్రాంట్ ఇస్తారు. రెండో ప్రైజ్ విన్నర్‌కు 11,250 యూరోలు, మూడవ ప్రైజ్ విన్నర్‌కు 7500 యూరోలు దక్కుతాయి. అవార్డు దక్కిన సినిమాలను జూన్ 3వ తేదీన సినిమా డు పాంథియన్ థియేటర్‌లో స్క్రీన్ చేస్తారు. గడిచిన అయిదేళ్లలో లా సినెఫ్ అవార్డుల్లో ఇండియాకు ఫస్ట్ ప్రైజ్ దక్కడం ఇది రెండో సారి. 2020లో ఎఫ్‌టీఐఐకి చెందిన అస్మితా గుహ నియోగికి అవార్డు దక్కింది. ఆమె క్యాట్ డాగ్ అనే చిత్రాన్ని తీశారు.



# చినుకు పడితే హైదరాబాద్ చిత్తడే

- మహానగరానికి పొంచి ఉన్న వర్షాకాలం ముప్పు
- ముంచుకు వస్తున్న వర్షాకాలం నిద్రమత్తులో ప్రభుత్వం
- చిన్న వర్షాలకే తటాకాలుగా మారుచున్న మహానగర రోడ్లు
- డ్రైనేజీల్లో పూడిక తీతపై సోయిలేని బల్దియా
- ప్రస్తుతం ఉపయోగంలో పాతకాలం డ్రైనేజీలే
- పూడికతో మూసుకు పోయిన డ్రైనేజీ వ్యవస్థ
- అటకెక్కిన పారిశుద్ధ్య కార్యక్రమాలు
- ఈదురు గాలికి విరిగి పడుచున్న బారీ వృక్షాలు
- రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు నీటితో ప్రబలుచున్న అంటువ్యాధులు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** విశ్వనగరంగా పేరుగాంచిన హైదరాబాద్ మహనగరంలో వర్షం కురిస్తే చాలు రోడ్లు,కాలనీలు చెరువులు, కుంటలను తలపిస్తున్నయి. ఇటీవల కురుస్తున్న చిన్నపాటి వర్షాలు, ఈదురు గాలులకే నగరమంతా జలమయమై అతలాకుతలంగా మారి రోడ్లపై నిలిచిన వర్షపు నీరు, ఈదురు గాలులకు కూలిన చెట్లు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఒక వైపు అభివృద్ధి పరంగా ముందుకు దూసుకెళ్తున్నా మహనగరంలో ఇంకా ఇలాంటి పరిస్థితులు తలెత్తడం గమనార్హం. నగరంలో ప్రస్తుతం ఉన్న జనభాకు సరిపోయేలా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం,దానికి తోడు కాలువల్లో చోట్ల చెత్తా చెదారం పేరుకొని వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి కాలువల్లోని మురుగు నీరు రోడ్లపైకి చేరతుండడంతో ప్రజలు భయంకరమైన అంటు వ్యాధుల భారిన పడి ఆ స్పత్రుల పాలవుచున్నారు. కాలువల్లో పేరుకున్న చెత్తను తొలగించి వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా పనులు చేపట్టడంలో బల్దియా సిబ్బందికి తీరిక లేకుండా పోయిందని పలువురు విమర్శిస్తున్నారు. ప్రతి సంవత్సరం రోడ్ల పేరున వేల కోట్లు ఖర్చు చేస్తన్న ప్రభుత్వానికి డ్రైనేజీ వ్యవస్థ ఎందుకు యాదికి రావడంలేదో ఆలోచించాల్సిన అంశం. నగరంలో ఇప్పటికి కొన్ని ప్రాంతాలలో పాత కాలపు డ్రైనేజీ ఉండడంతో ప్రస్తుతం అది ప్రజల అవసరాలకు సరిపోక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుచున్నారు. అలాగే లక్షలు వెచ్చించి రోడ్లు వేసినను భారీ వర్షం కురిస్తే నీరు బయటికి వెళ్లే మార్గం లేక ఆవరణ లోనే నిలిచి పోతోంది. దీంతో వర్షం ఆగిన వెంటనే బల్దియా సిబ్బంది రంగప్రవేశం చేసి రోడ్లపై నిలిచిన నీటిని బయటకు పంపడానికి అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితులు దాపురించాయి. అలాగే ప్రధాన కాలువల్లో పూడిక పనులు జరగకపోవడం వల్ల వర్షాకాలంలో కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో రోడ్లు మురుగునీటితో నిండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు.

## ఈదురుగాలులకు కూలుతున్న చెట్లు

వర్షాకాలంలో వర్షాంతో పాటు వీచే ఈదురు గాలులకు పలు ప్రాంతాల్లో చెట్లు కూలే ప్రమాధం పొంచి ఉంది. దీంతో కూలుచున్న చెట్టను యుద్ధప్రతిపాధికన వెంటనే తొలగించి వాహణ చోదకులకు, పాధాచారులకు ఎలాంటి ఇంబందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు.

అలాగే వర్షాకాలంలో భారీగా కురిసే వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు మునిగి ఇండ్లల్లోకి నీరు చేరే అవకాశం ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, కాలువలలో పూడిక తీసే పనులను వెంటనే ప్రారంభించి వర్షాలు పడే లోగా అన్నింటిని చక్కపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుచున్నారు. కొన్ని కాలనీలలో కాలువలు లేకపోవడంతో వర్షపునీరు పోయే వీలు లేక, రోజుల తరబడి నీరు రోడ్లపైనే ఉంటుందని, దీని వల్ల దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వెంటనే నగరంలో డ్రైనేజీ కాలువలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి అదృశ్యం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కుటుంబ కలహాలతో ఒక వ్యక్తి అదృశ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం కుటుంబ కలహాల తో మనస్థాపానికి గురైన గౌటి నర్సింగరావు ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయినట్లు వాళ్ల అక్క పేర్కొన్నారు. తెలిసిన బంధువులను విచారించిన ఆచూకీ తెలియకపోవడంతో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా చూసిన వెంటనే ఈ నెంబర్లకు ఫోన్ చేసి తెలపాలని కోరారు. 8712511241, 8125834846, 9701283500

## రిటర్నింగ్ ఆఫీసర్ నిర్లక్ష్యమే తప్పిదాలకు కారణం

- ఎండార్స్మెంట్ కాపీలో కూడా స్టాంపు వేయలేని నిర్లక్ష్యం
- ఇంత బాధ్యతారాహిత్యంగా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారులు
- బ్యాలెట్ పేపర్ పరీక్షరించకుండా నే ఇద్దరి అభ్యర్థుల సేమ్ అడ్రస్
- ఇంత నిర్లక్ష్యం చేసిన చర్యలు తీసుకోవడంలో ఉన్నత అధికారులు పూర్తిగా విఫలం



**ఆత్మకూరు (ప్రశ్న న్యూస్)** శ్రీశైలం నియోజకవర్గం లో 13న జరిగిన ఎన్నికల లో ఇండిపెండెంట్ అభ్యర్థుల అడ్రస్ తారుమారు చేసిన రిటర్నింగ్ అధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని లీగల్ నోటీసులు జారీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినట్టు జై భీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థి మేడిగ సుష్మిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారి తనకు పంపిన ఎండార్స్మెంట్ లో కూడా కనీసం స్టాంపు కూడా వేయకుండా పంపించడం జరిగిందంటే విధుల పట్ల ఎంత నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారో ఉన్నత అధికారులే అర్థం చేసుకోవాలన్నారు. ఈ నిర్లక్ష్యం వల్ల తన అడ్రస్ పూర్తిగా మార్చి వేశారని తను నివసించేది శ్రీశైలం అయితే మహానంది అడ్రస్ పెట్టడం వాళ్ళ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. అదే విధంగా ఒకే బ్యాలెట్ పత్రంపై ఇద్దరి అభ్యర్థుల అడ్రస్ ఒకేలా ఉంటే కనీసం అది కూడా గుర్తించకుండా సిబ్బంది, రిటర్నింగ్ అధికారి తమ విధులు నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. ఇంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సిబ్బంది అధికారులపై ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రధాన అధికారి వెంటనే చర్యలు తీసుకోవాలని వారిని సస్పెండ్ చేయాలని ఆమె కోరారు.

# పాఠశాలలో మొదలైన పుస్తకాల వ్యాపారం

- విద్య నేర్పే ఉపాధ్యాయులే పాఠశాలలో కిరణా షాపులు గా పుస్తకాల వ్యాపారం





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ అనుమతులకు వ్యతిరేకంగా పాఠశాలలు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులకు కనపడదా.? ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని పాఠశాలల పై చర్యలు తీసుకోరా.?రాజకీయ పార్టీల అండదండలు ఉంటే ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇస్తారాజంగా పాఠశాలలు నిర్వహించుకోవచ్చా అన్నట్లుగా మారింది పరిస్థితి.పార్టీల జెండాలు ఉపాధ్యాయులు మోస్తే ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోవడం లేదు అధికారులు.ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ ఎండకు ఆ గొడుగు పట్టే ఉపాధ్యాయులు రాజకీయాల్లో ఉంటే ఆ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాలలు, కిడ్స్ స్కూల్లో, గల్లీ కో పాఠశాల వెలుస్తున్న విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక అంతర్యం ఏమిటినీ స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.అనుమతులు ఒక పాఠశాలకు తీసుకొని ఆ పక్కనే అనుమతి లేకుండా ఒకటి రెండు పాఠశాలలు నడుపుతున్న విద్యాశాఖ అధికారులు ఆ స్కూల్ లపై చర్యలు తీసుకోకుండా ఉండడం వెనకాల లంచాలే కారణం అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఒకటో తరగతి నుంచి ఏడవ తరగతి వరకు ప్రభుత్వ అనుమతులు తీసుకొని, పదవ తరగతి వరకు అనుమతులు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులకు ఈ విషయం తెలిసి కూడా లంచాలు తీసుకొని మౌనం వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.అనుమతులు లేకుండా అధికారుల అండదండలు ఉంటే ఇష్ట రాజ్యాంగ ఎన్ని పాఠశాల అయినా నిర్మించుకోవచ్చా అన్నట్లుగా మారింది పరిస్థితి.విద్యాశాఖ అధికారులకు ప్రభుత్వం అనుమతితో ఎన్ని పాఠశాలలు నిర్వహిస్తున్నారో తెలియదా.? ఎవరైనా పాఠశాలలపై ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి.

విద్యాశాఖ అధికారులు తనిఖీల పేరుతో తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నా పాఠశాలలు నిర్వహిస్తున్నారు.ప్రభుత్వ నియమ నిబంధనలను ఎక్కడ కూడా అమలు చేయకుండా వారికి తోచిన విధంగా ఫీజులను పెంచుకుంటూ పోతూ, తమ పాఠశాలలో అమ్మే పుస్తకాలను మాత్రమే తీసుకోవాలని విద్య నేర్పించే ఉపాధ్యాయులు పాఠశాలలో పుస్తకాలు, డ్రెస్సులు, అమ్ముతున్నారంటే పాఠశాలలో వ్యాపారం ఎంతగా సాగుతుందో విద్యాశాఖ అధికారులకు తెలిసి కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న పాఠశాలల పై పాఠశాలల పుస్తకాలు అమ్మే వారి పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రతి పాఠశాలలో ఫీజుల నియంత్రణ కమిటీని వేయాలని తమ తమ పాఠశాలలో ఏ తరగతి కి ఎంత ఫీజు ఉందో బోర్డు పై రాయాలని, ప్రభుత్వము ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణ కమిటీని వేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. పదవ తరగతి వరకు అనుమతి లేకుండా పాఠశాలలో నిర్వహిస్తున్నారని, అనుమతుల్లేని పాఠశాలలు పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ వేరే పాఠశాలలో, ఇప్పటివరకు ఒక పాఠశాలలో చదివిన విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు మాత్రం మరో పాఠశాల పేరు పరీక్షలు రాస్తున్నారని, తల్లిదండ్రులకు విద్యార్థులకు కూడా ఈ విషయాలు తెలియకుండా ఉపాధ్యాయులు తెలుపకుండా టీసీలు మెమోలు వాళ్ళు చదువుకున్న స్కూల్లో పేరుతో కాకుండా పదవ తరగతి పరీక్షలు రాసిన స్కూల్ పేరుతో ఇస్తున్నారని ఆ విషయం తల్లిదండ్రులు కూడా తెలియదని, హైదరాబాదులో చదువుకున్న విద్యార్థులకు మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, జిల్లాల స్కూల్ సర్టిఫికెట్లు ఇస్తున్నారని ఈ విషయం తెలియకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. విద్యాశాఖ అధికారులు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై ఆశ్చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# అడ్డగుట్టలో అక్రమ నిర్మాణాలకు అతనే అండా.?

- అక్రమ నిర్మాణాలపై వసూల్ దందా చేస్తుంది ఎవరు.?
- ఒక నోటీస్ ఇచ్చి చేతులు దులుపుకున్న చైన్ మెన్ నాగయ్య
- పత్రికలలో కథనాలు వచ్చిన డోంట్ కేర్ అంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- జిహెచ్ఎంసిలో ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే అవినీతికి అక్రమ నిర్మాణాలకు కారణమా.?


ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

అడ్డగుట్టలో అక్రమ నిర్మాణాలకు అండ ఎవరు.?



**తార్నాక (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ లు బాధ్యతారాహిత్యంగా విధులు నిర్వహిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణాలను మొదట గుర్తించేది చైన్ మెన్ లే వాటిని కాపాడేది కూడా వారే. అక్రమ నిర్మాణదారులతో ముందుగానే అంతర్గత ఒప్పందాలు చేసుకొని ఉన్నత అధికారులకు రాజకీయ నాయకులకు రిపోర్టర్లకు తప్పుడు సమాచారం ఇస్తూ అక్రమ నిర్మాణదారునికి పూర్తిగా సహకరిస్తున్నారు జైన్ మెన్లు ఇది కేవలం సికింద్రాబాద్ సర్కిల్ కు మాత్రమే కాదు టోటల్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చైన్ మెన్ ల దండ ఇలాగే జరుగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. అడ్డగుట్ట డివిజన్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలకు అండ ఎవరు.? అని ఏప్రిల్ 30న వచ్చిన అక్రమ నిర్మాణం వార్త కథనం ప్రజాప్రశ్న దినపత్రికలో ప్రచురించిన విషయంపై ఇప్పటి వరకు ఆ అక్రమ నిర్మాణం (ఇంటి నెంబర్ : 10-4- ఏ/542 పక్కన)పై సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టక పోగా ఆ అక్రమ నిర్మాణానికి ఓ ప్రజాప్రతినిధి అండ ఉన్నదని అందుకే ఎటువంటి చర్యలు చేపట్టకపోతున్నామని చెబుతుండడం అనేక విమర్శలకు తావిస్తుంది. అలాగే లాలాగూడ లో కూడా 10 ఫీట్లు కూడా లేని గల్లీలో అంతస్తుల అక్రమ నిర్మాణం చేపిస్తున్న ఘనత మన టౌన్ ప్లానింగ్ అధికారది, సిబ్బందిదే. ఈ అక్రమ నిర్మాణ దారుడు సైతం ఆ ప్రజాప్రతినిధి బందువుకు పెద్ద మొత్తంలో డబ్బులు ముట్టచెప్పినట్లు చర్చ జరుగుతోంది. తన అక్రమ నిర్మాణం దగ్గరికి ఎవరు వచ్చే సాహసం చేయలేరని దీమా వ్యక్తం చేస్తుండడంతో ఇంకొంతమంది అక్రమ నిర్మాణ దారులు రెచ్చిపోతున్నారని స్థానికులు వాపోతున్నారు. గరీబోల్లు గల్లీలో అనుమతులు లేకుండా తాము ఉండడం కోసమే కేవలం రెండు అంతస్తులు నిర్మాణం చేసుకుంటే వారికి చుక్కలు చూపించే అధికారులు, నాయకులు కేవలం అద్దెల కోసమే ఎటువంటి అనుమతులు లేకుండా 5 అంతస్తుల భవనం అదీ కేవలం నలభై గజాల స్థలంలో చేపట్టి దానికి రంగులు వేసుకునే వరకు కూడా సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల, ప్రభుత్వ రాబడికి గండి పడుతుండడంపట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జోనల్ కమిషనర్ స్పందించి ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు చేపట్టడం ద్వారా ఇతర అక్రమ నిర్మాణ దారులకు, బిల్డర్లకు హెచ్చరిక జారీ చేయాలని వారు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588